

నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
19 నవంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల










# బీసీలపై జగన్‌రెడ్డికి కపటప్రేమ

ఇదీ రాష్ట్ర జగన్‌రెడ్డి ప్రభుత్వం తీరు: కొనకళ్ల నారాయణ

బీసీలను మభ్యపెట్టి ప్రభుత్వం ఏర్పాటు: ఎమ్మెల్యే అనగాని

స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ ఎత్తివేసిన జగన్‌రెడ్డి: ఎమ్మెల్యే ఏలూరి

బాపట్లలో బీసీలకు నమ్మకద్రోహంపై ఐక్యపోరాట సభలో వక్తలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బీసీ ఓట్లే ముద్దు అని వారి రాజ్యాధికారం వద్దు అనేది జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్దేశ్యమని మాజీ మంత్రి కొనకళ్ల నారాయణ దుయ్యబట్టారు. బాపట్ల పట్టణం పెదనందిపాడు ఆర్‌ఓబి చివర ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీసీలకు ప్రభుత్వం నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మచిలీపట్నం మాజీ మంత్రి కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 140 కులాలు, 50% జనాభాతో ఆంధ్ర రాష్ట్రానికి వెన్నుముకగా నిలిచిన బీసీలున్నారని తెలిపారు. బీసీల ఒక్కమాటతో ప్రభుత్వాన్ని స్థాపించగలదని, తేడా వస్తే కూల్చగలదని స్పష్టం చేశారు. బీసీల మాట ఒక శిలాశాసనమని, ఎన్నికలు అనగానే ప్రతి రాజకీయ పార్టీకు గుర్తొచ్చేదే బీసీలు అన్నారు. మనల్ని వాడుకొని మన ఓట్లతో గెలిచారని, బీసీ సోదరులకు ఈ ప్రభుత్వంలో ఏం న్యాయం జరిగిందో నిలదీయాలని పిలుపునిచ్చారు. రేపల్లె శాసనసభ్యులు మిగతా 3లో





# రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజ్యాంగం

వైసిపి పాలనలో దళితులకు రక్షణ కరువు

దళితుల మోసం చేసిన ఘనత జగన్‌దే

సంక్షేమ పథకాల రద్దుతో జీవనం అగమ్యగోచరం

గ్రామసమగ్రాభివృద్ధి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే ఏలూరి హామీ

యద్దనపూడి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసి, తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో దళితులకు రక్షణ కరువైందన్నారు. దళితులపై దాడులు దౌర్జన్యాలతో భయభ్రాంతు లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతంలో ఇలాంటి పాలన ఎన్నడూ చూడలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి దళితులకు రక్షణ కల్పించడంలో విఫలమ య్యారని ఆరోపించారు. మాస్క్ అడిగిన విద్యావంతుడు దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ను వైసీపీ ప్రభుత్వం పిచ్చోడిగా ముద్ర వేసి బలిగొందన్నారు. వైసిపి పాలనలో అనేక మంది దళిత బిడ్డలు అసువులుబాసారన్నారు. తెలుగుదేశం మిగతా 3లో

# గోతులు కూడా పూడ్చలేని 'బాలినేని'

ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలి: దామచర్ల

2024లో బటన్ నొక్కి జగన్‌ను సాగనంపుతారు: రియాజ్



12లో...

# శ్రీ హరిహర క్షేత్రంలో నేటి నుంచి నిత్యాన్నదానం

## శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట మహోత్సవం, మహాపడి భజన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో 19వ తేదీ ఆదివారం నుంచి సర్వ దీక్షా స్వాములకు ఏటా ఆనవాయితీగా జరుగు నిత్యాన్నదానం ప్రారంభిస్తున్నట్లు శ్రీ హరిహరక్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా క్షేత్రంలో ఆదివారం ఉదయం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు హరిహరసుత అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, పంచామృత, అభిషేకాలతో పాటు కలశ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ అయ్యప్ప



సేవా సమాజం ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న నిత్యాన్నదానాన్ని మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రారంభిస్తారని వెల్లడించారు. ఆదివారం రాత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాముల శ్రీ హరహర సుత శ్రీ అయ్యప్పస్వామి వారి మహా పడిపూజ జరుగుతుందని తెలిపారు. మహా పడిపూజ అనంతరం భక్తులకు, సర్వ దీక్షా స్వాములకు శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట, అభిషేకం, మహాపడి పూజ, నిత్యాన్నదాన పథకంలో సర్వ దీక్షాస్వాములు పాల్గొని భిక్ష స్వీకరించి శ్రీ అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని స్వాములను కోరారు.




## నవ వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజోలు గ్రామంలో శనివారం జరుగుతున్నటువంటి కొమ్మూరి వారి వివాహ మహోత్సవానికి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాత ఏడుకొండలు, పంతాని మురళి, మేక రాజేష్, పి కుమారస్వామి, తాతా సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నడింపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు పులి వెంకటేశ్వ రరావు శనివారం అనారోగ్యం తో మృతి చెందారు. పార్థివ దేహాని రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా తెలిపారు. అలాగే గూడవల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మిద్దె సాయిబాబా గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పులి ఏడు కొండలు, గోగినేని సుబ్బారావు, మాజీ సర్పంచ్ వీరంకి వెంకట సాంబయ్య, వైస్ సర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 379 వ రోజున అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 379 వ రోజు బాపట్ల కి చెందిన కర్పూరపు కృష్ణ మనోహర్ 26వ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు మురళి - మంజులత సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారా న్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తులకు అన్నదానం



కర్లపాలెం ,మేజర్ న్యూస్.మండల కేంద్రం కర్లపాలెం ఎం వి రాజుపాలెంలోని నాగమ్మ తల్లికి నాగులచవితిని పురస్కరించుకుని శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేసి దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం భక్తుల కు అన్నదాన కార్యక్రమంను జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న మహిళలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి అనేక పదవులను కేటాయించి సామాజిక న్యాయం పాటించారని ఉమ్మడి గుంటూరు జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మిమదన్ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి బీసీ వర్గాల వారిని ఉన్నత పదవులలో ఉంచారు అనడంలో ఎలాంటి సందేహం లేదని దానికి నిదర్శనం నేనే గౌడ సామాజిక వర్గంలో పుట్టి పెరిగిన తనకు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జిల్లా పరిషత్ సభ్యురాలు పదవి కేటాయించి జిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యురాలుగా ఎంపిక చేశారని ప్రస్తుతం ఆయన తనయుడు జగనన్న తనను గుర్తించి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో డీసీఎంఎస్ చైర్ పర్సన్ పదవి కేటాయించారని ఆమె తెలిపారు. తనతో పాటు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం విస్మరించిన అనేక సామాజిక వర్గాల వారికి కూడా వివిధ పదవులను కేటాయించారని ఆమె గుర్తు చేశారు. జగనన్న అధికారం చేపట్టిన నాటి నుంచి కుల మత ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆమె తెలిపారు. రైతులను అన్ని విధాల ఆదుకునే క్రమంలోనే ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనాలు నాటిన నాటి నుంచి పంట కొనుగోలు వరకు కూడా ఆర్.బి.కె కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ పండించిన పంటకు సరసమైన ధరలు కూడా అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులను భారత దేశ చరిత్రలోనే లేనివిధంగా ఐక్యరాజ్యసమితి సమావేశాలలో పాల్గొని ప్రసంగించే అవకాశం కల్పించి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని ఆమె అన్నారు. వైద్యరంగంలో అనేక రకాలైన మార్పులను చేపట్టి కరోనా సమయంలో రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కరోనా బారిన పడి ప్రాణాలు పోగొట్టుకో కూడదని దృఢ సంకల్పంతో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి మందులు పంపిణీ చేసి ఎందరో జీవితాలను కాపాడారని ఆమె గుర్తు చేశారు. గతంలో వృద్ధాప్య పెన్షన్ తీసుకోవడం కోసం సచివాలయాల వద్ద అధికారుల కోసం వేచి చూడాల్సి వచ్చేదని ప్రస్తుతం వాలంటరీ వ్యవస్థ ద్వారా తెల్లవారకముందే తమ ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ లు అందించడం భారత దేశమే గర్వించదగిన విషయమని ఆమె తెలిపారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ లో జగనన్న చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలకు ఆద ర్శంగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు.

## గ్రంథాలయాలు దేవాలయాలుగా విద్యార్థులు భావించాలి



కొల్లూరు,మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం నందు 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లూరు సబ్ రిజిస్టార్ షేక్. పర్వీన్ బాబి పాల్గొన్నారు. షేక్ పర్వీన్ బాబీ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాల ని,గ్రంథాలయాలకు విద్యార్థులకు క్రమం తప్పకుండా వచ్చి పుస్తకాలను చదువుకోవాలని, గ్రంథాలయాలు ఆధునిక దేవాల యాలుగా తోడ్పడుతున్నాయని, పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది అని అన్నారు. తదుపరి సబ్ జూనియర్స్ కు వారికి నచ్చిన బొమ్మ, జూనియర్స్ కు ప్రకృతి దృశ్యం మరియు సీనియర్స్ కు పర్యావరణం- సంరక్షణ అనే అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలను కొల్లూరు సబ్ రిజిస్ట్రారు సీనియర్ అసిస్టెంట్ కుసుమ, గ్రంథాలయ అధికారి వై. రాంబాబు,బాలుర ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు డేవిడ్ ,బాలికల ఉన్నత పాఠశాల ల్యాబ్ అసిస్టెంట్ ఆర్. శ్రీనివాసాచార్యులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.ఎఫ్.ఎస్ ఉపాధ్యాయులు సిహెచ్ .సుధాకర్ పర్యవేక్షించారు.

## బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: గర్భవతులు బాలింతలు చిన్నారులు అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ పి.నాగరాజుకుమారి శనివారం దోనేపూడి అంగన్వాడి కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమంలో తెలియజేశారు,ఈసందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లులు తమ పిల్లల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులోనే వివాహమన్నది వారి దృష్టికి తీసుకు రాకూడదని చదువు పట్ల ఆసక్తి కలిగించాలని బాల్యవివాహాలకు దూరంగా ఉంచాలని ఆమె తెలియజేశారు, గర్భిణీ స్త్రీలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన పదార్థాలను తయారీ విధానాన్ని ప్రజలకు అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన పోషకాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పిన్ నాగరాజు కుమారి, అంగన్వాడీ టీచర్స్ యస్. సౌభాగ్యలక్ష్మి,డి. సంధ్య ఆయాఎల్ బసవపూర్ణ, మరియు పిల్లల తల్లులు కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పలు శాఖలలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు జవాబుదారీతనంతో పనిచేస్తూ,ప్రజలకు సేవలు అందించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యల్లమాటి మోహనరావుఅన్నారు.శనివారం వేమూరు మండల పరిషత్ కార్యాలయంనందలి,రోశయ్య సమావేశ హాలులో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోరకు కృషి చేయాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి నిధుల ద్వారా జరిగే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.జగనన్న కాలనీలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు వారి,వారి శాఖల పనితీరును సమావేశంలో వివరించారు.అజెండాలోని పలుఅం శాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో అనురాధ,ఉపాధ్యక్షులుషేక్ బాజీ,పలువురు ఎంపీటీసీ సభ్యులు,పలు గ్రామాల సర్పంచ్ లు,కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిధుల వివరాలు అందించాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయానికి,ప్రభుత్వం నుంచి మంజూరు నిధులు, ఖర్చుల వివరాలు తెలియపరచాలని,వేమూరు మండలం చావలి గ్రామ ఎంపిటిసి సభ్యులు గాజుల నగేష్ ఇంచార్జ్ ఎంపీడీవో అనురాధకు వినతి పత్రం అందించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో ను కలిసి 2020-21,2021-22 మరియు2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి,ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రాంట్ వివరాలు, మండల పరిషత్ గ్రాంట్ వివరాలు,ఆయా నిధులు దేనికి ఖర్చు చేసింది పూర్తి వివరాలతో అందించాలని సమాచార హక్కు చట్టం ద్వారా వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు,ఖర్చుల వివరాలు ఎంపీటీసీ సభ్యులకు కూడా తెలి యని వ్వడం లేదని,తాను ప్రాతినిధ్యం వహి స్తున్న ప్రాదేశిక నియోజ కవర్గంలో యెటు వంటి నిధులు అందిం చలేదన్నారు. మండల పరిషత్ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నది కూడా కనీసం సభ్యులకు కూడా తెలియనీయక పోవడం శోచ నీయమన్నారు. దీనిపై సమాచార హక్కుచట్టం ద్వారా వివ రాలు అందించాలని కోరినట్లు ఎంపిటిసి నగేష్ తెలిపారు.

## మట్టి ఖర్చులకు ఐదువేలు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో మేకలవారి పాలెంకు చెందిన జోగి దావీదు మరణించారు. శాసన సభ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు డాక్టర్ బాలకృష్ణ మూర్తి గారి సహాయ సహకారంతో పేరలి నరసయ్య చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ , మండల ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చు మీరయ్య , కోఆర్డినేటర్ పేరలి శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గేరా ఏసుబాబు, మద్ధిబోయిన శివరావు ,మల్లెల పౌలు ,కర్రి ముక్కంటి ,కాటూరి ప్రసాద్ ,బొలగాని వెంకటేశ్వర్లు , వడ్లమూడి మల్లిఖార్జున్ ,నాదెళ్ల బాబురావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి వ్యవసాయ యాంత్రీకరణ



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: అఖిల భారత వరి పరిశోధనా సంస్థ నుండి డాక్టర్ సి ఎన్ నీరజ, డాక్టర్ కె సురేఖ, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ శైలజ, నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ ప్రభు కార్తికేయన్ మరియు బాపట్ల వారి పరిశోధన కేంద్రం నుండి డాక్టర్ కృష్ణవేణి ప్రాణధార వరి వ్యవసాయ యాంత్రీకరణ చేసిన వరి క్షేత్రమును సందర్శిం చారు. జమ్ములపాలెంలో ఉన్న ప్రాణదార సెంట్రల్ వర్క్ షాప్ లో ఉన్న వరి పంటలో వాడు యంత్రం అవి పని చేసే విధానమును చూచి భవిష్యత్తులో సుస్థిర వరి వ్యవసాయం చేయాలంటే యాంత్రికరణ వాడాలని సూచించారు.ప్రాణదార సంస్థ వరి యాంత్రికరణ అమలు చేయు విధానమును ప్రశంసించినారు. ఈ కార్యక్రమంలో ప్రాణదార సంస్థ నుండి కుర్ర పుండరీకాక్షుడు, రైతులు నూతలపాటి బాబు, పువ్వాడ బసంత్ కుమార్, మెట్ల కోటేశ్వరావు పాల్గొన్నారు.

# బీసీలపై జగన్‌రెడ్డికి కపటప్రేమ



**మొదటి పేజీ తరువాయి** అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ 50 శాతం జనాభా ఉన్న, అసెంబ్లీలో మన స్థానం ఏంటని, రాజకీయంగా మన స్థానం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఈ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టి ప్రభుత్వాన్ని స్థాపించిందని ఎద్దేవా చేశారు. కానీ బీసీలకు ఏం న్యాయం చేశారని, రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలకు అంతే లేదన్నారు. 30కి పైగా సంక్షేమ పథకాలు మనకు అందకుండా చేస్తున్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. బాపట్ల పార్లమెంట్ అధ్య క్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివ రావు మాట్లాడుతూ బీసీ పక్షపాతి అని చెప్పుకుంటూ తిరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానిక సంస్థల్లో 10% రిజర్వేషన్ ఎత్తేశారని దుయ్యబట్టారు. దీనికిగాను 16,800 పదవులు మన బీసీ సోదరులకు దూరం చేశారన్నారు. బీసీ కార్పొరేషన్ నిధులు ఏమై నట్టు? సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు తినేసారని ఆరోపించారు. బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ దామాషా పద్ధతిలో చూసుకుంటే 50 శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీలో సముచిత స్థానం కల్పించా లని, కానీ ఈ వైకాపా ప్రభుత్వానికి చేతకాలేద న్నారు. ఆ ఒక్క కులమే రాజ్యాధికారాన్ని అందుకున్నారని, మరి బీసీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 'బీసీ ఓట్లు ముద్దు బీసీలకు రాజ్యా ధికారం వద్దు' అన్నట్టు జగన్‌రెడ్డి తీరు ఉందన్నారు. జనసేన కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ బీసీల ఓట్లే ముద్దు, బీసీలు వద్దు అనే ఒంటెద్దు పోకడతో వైకాపా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పుడు మళ్లీ సామాజిక బస్సుయాత్రతో మరోసారి బీసీలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. 2019 ఎన్నికల్లో మోసపోయిన ప్రజలు, ఈసారి మాత్రం



వైకాపా వెన్ను విరిచి, గద్దె దించాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.ఎం.కొండయ్య మాట్లాడుతూ బీసీ ఓట్ల కోసం వైకాపా ప్రభుత్వం మళ్ళీ కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. ఓబీసీ కులగణన చేస్తామని మళ్లీ బీసీలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఓబీసీ కుల జన గణన వెంటనే చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇవన్నీ కేవలం టిడిపి, జనసేన సమన్వయ ప్రభుత్వంతోనే సాధ్యమని వెల్లడిం చారు. బీసీలందరూ మరొక్కసారి ఆలోచించా లని, ఎవరు మనతో నిజంగా ఉన్నారో, ఎవరు నటిస్తున్నారో మన టిడిపి, జనసేన ప్రభుత్వం వస్తే బీసీలకు సరైన స్థానం గౌరవం లభిస్తుందని తెలియజేశారు.

## వావిలేటిపాడులో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు ప్రారంభం



జరుగుమల్లి, మేజర్ న్యూస్: 2024 నుంచి 25 వరకు చేపడుతున్న మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనులను కొత్త పనులు గుర్తించడంపై గ్రామసభలు శనివారం వావిలేటిపాడు గ్రామంలో సచివాలయంలో ఎంపీడీవో కే.జలజాక్ష్మి ఆధ్వ ర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న కొత్త పనులపై గ్రామాల ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. అయితే చేసేపని గ్రామం లో ప్రజలకు అందరికీ తీర్మానం చేసిన తర్వాతనే ఈ పనులు ప్రారంభి స్తారని ఈ సందర్భంగా ఎంపీడీవో కోరారు. అయితే గ్రామాల్లో ఈ పనులు చేసేటప్పుడు ఉపాధి కూలీల సంఖ్య పెంచేందుకు జాబ్ కార్డు ఉపాధి కూలీలకు తప్పనిసరి అవసరమా అని ఈ సందర్భంగా ఆమె తెలి పారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, పంచా యతీ సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, పంచాయతీకార్యదర్శి బ్రహ్మయ్య, ఎనర్జీస్ ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక సమీక్ష



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయం మార్కాపురం నందు శనివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా పుస్తక సమీక్ష గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా అన్నపురెడ్డి విశ్రాంత ఉప సంచాలకులు పాల్గొనుట జరిగినది. విద్యార్థులకు పుస్తక సమీక్ష గురించి వివరించుట జరిగినది. తరువాత విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక సమీక్ష పోటీలు నిర్వహించిట జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కె.శ్యామ్ మేరీ, ఎస్‌డి అమీనా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు 54 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం గ్రంథ పాలకులు జీ.వి.శివారెడ్డి తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్లలో పేకాట ఆడుతున్న ఐదు మంది అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వారికి అందిన సమాచారం ప్రకారం గ్రామ సమీపంలోని చిలచట్లలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.3400లు నగదు 55 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజ్యాంగం



**మొదటి పేజీ తరువాయి** ప్రభుత్వ హయాంలో ప్రవే శపెట్టిన 28 దళిత పథకాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశాడ న్నారు. చంద్రబాబు పాలనలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి ఉన్నతికి పాటుపడ్డారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టి దళిత బిడ్డలు సైతం విదేశాల్లో ఉన్నత చదువులు చదివే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పాలనతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమన్నారు.

**ఇంటింటికి వెళ్తూ వినూత్నంగా....**

లక్కవరంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలిత గ్రామస్తులు ఏలూరికి దిష్టి తీసి హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ ముందుకు సాగారు. మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఒక భరోసా ఇచ్చారు. లక్కవరం గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న ప్రభుత్వంలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలలో చర్చిలలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి వెంట చిన్నారులు వృద్ధులు మహిళలు కదం తొక్కారు.

## బాలినేని నిజాయితీని నిరూపించుకోవాలి

### గంగాడ సుజాత మేయర్ పదవీకి రాజీనామా చేయాలి

### మీడియాతో టిడిపి కార్పొరేటర్లు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండువారిపాలెం భూ సమస్యలను పరిష్కరి స్తానని జీపిఏ చేయించు కున్న మేయర్ గంగాడ సుజాతపై చట్టపరమైన విచారణ చేయించి తగు చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, అంబురి శ్రీనివాసులు,తప్పరపల్లి రవితేజ, వర్డ్స్ వర్త్, గుండపల్లి మస్తానమ్మ, వేమూరి అశ్వినిలు మాట్లాడారు. భూ సమస్యలు పరిష్కరించాలంటే జీపిఏ చేయించుకుంటా..? అంటూ మేయర్‌ను సూటిగా ప్రశ్నించారు. ఈ తంతు మీడియా ద్వారా బయట ప్రజలకు తెలియడంతో జీపిఏను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటన చేయడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. ఈ విషయంలో విచారణ చేయించి మేయర్ పదవీకి రాజీనామ చేసి బాలినేని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## శారా హోంలో శ్రీరామ్ హాస్పిటల్ ఉచిత దంత పరీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు గుంటూరురోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో సంతనూతలపాడు దగ్గర గల శారా కవనెంట్ హెూమ్స్‌లో ప్రత్యేక అవసరాల పిల్లలకు శనివారం ఉచి తంగా దంత పరీక్షలు నిర్వహించారు. సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ నందలూరు సరయు పిల్లలను పరీక్షించి దంత సంరక్షణ, దంత ఆరోగ్యం మీద అవగాహన కల్పించి ప్రత్యేక అవసరాల పిల్లలు తీసుకోవలిసిన జాగ్రత్తలు సూచించి 65 మంది పిల్లలకు దంత పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో శారా కవనెంట్ హెూమ్స్ జనరల్ మేనేజర్ రమేష్, శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, నాగరాజు, పున్నయ్య, రజిత, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల ప్రచారంలో శ్రీపతి సతీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజావాణి ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ అన్న బిడ్డ సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెలమ్మ గద్దర్‌ను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయానికి గత రెండు రోజులుగా ప్రచారం చేస్తున్నామని కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలమ్మ గద్దర్ కచ్చితంగా విజయం సాధి స్తుందని దళిత బహుజనల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ ద్వారా వెన్నెలమ్మ నెర వేరుస్తుందని తెలిపారు.ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ రాబోవుచు న్నది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమని తద్వారా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో కూడా పూర్వ వైభవం దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'కులగణన సర్వే'ను పక్కాగా నిర్వహించాలి

### – నమోదు ప్రక్రియలో సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరావాలి

### – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 27 నుంచి నిర్వహించే కులగణన సర్వేలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కులగణన సర్వే నిర్వహించాల్సిన తీరుపై శనివారం జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులుతో కలిసి కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులాల వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి ఇంటిలోని వారి వివరాలను నమోదు చేశాక వాలం టీరు, సచివాలయ ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని స్పష్టం చేశారు. సర్వే పూర్తి అయ్యేంత వరకు ఈ వివరాలను నమోదు చేస్తున్న మొబైల్ ఫోన్‌ను కూడా మార్చరాదని చెప్పారు. ఆయా అంశాలపై సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ఈ నెల 20, 21 తేదీలలో మండల స్థాయిలో 22న సచివాలయాల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. వలసవెళ్లిన వారు కూడా ఈ సర్వే దృష్ట్యా స్వగ్రామాలకు చేరేలా వారి కుటుంబ సభ్యులతో ముందుగానే మాట్లాడాలని చెప్పారు. ఈ సర్వే జరుగు తున్న తీరును డివిజన్ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్. లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పి.జగన్నాధరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఎం. అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఏ.సునీల్ కన్నా, సచివాలయాల నోడల్ ఆఫీసర్ టి.ఉషారాణి, జడ్పీ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. సుబ్బారావు, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ. సి. హనుమంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I Jarugumalli Preethi Serena (old name) ,D/o jarugumalli Prakash Raj ,R/0.D. No: 2-49, nayanapalli, vetapalem , 523187. Changing my name from jarugumalli Preethi Serena (old name) to JARUGUMALLI SERENARAJ ( new name) . Henceforth I am being called as JARUGUMALLI SERENA RAJ.

**పోయినది**

నెల్లూరు జిల్లా కందుకూరు శ్రీనగర్‌కాలనీకి చెందిన నాగు లూరి ఆదిలక్ష్మి భర్త వెంకటేష్‌కు చెందిన కందుకూరు గ్రామ సర్వే నెంబర్ 844/1 Bలో 144 చ. గజముల స్థలముకు సంబంధిం చిన రిజిస్టర్ డాక్యుమెంట్ నెం: 2581/2014, తేదీ 07.08.2014 కాగితాలు కందుకూరులో పోయి నాయి. ఎవరికైనా దొరికినచో కింది నెంబర్‌ను సంప్రదించ గలరు. 9381045251.

## ముప్పలనేనికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు ముప్పలనేవి శేషగిరిరావు నాలుగో వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం జిబిసి రోడ్ లోని సుమంత్ బయో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్మృతి వనంలో శాసనసభ్యులు కోన రఘుపతి శేషగిరిరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన సుమంత్ రైస్ రిటైల్ షాపు నందు దీపావళి సందర్భంగా లక్కీ డ్రా స్కీం విజేతలను కోన రఘుపతి చేతుల మీదుగా లక్కీ డ్రా తీయడం జరిగింది అందులో మొదటి బహుమతి డి. సుబ్బారెడ్డికి సాంసంగ్ టీవీ, రెండవ బహుమతి ఎం. బ్రహ్మారెడ్డి బట్టర్ ఫ్లై వెట్ గ్రైండర్, మూడవ బహుమతి జి. గౌతమ్ రెడ్డి ప్రీతి మిక్సీ గెలుపొ ందారు. ఈ కార్యక్రమంలో కుమారుడు ముప్పలనేని శ్రీనివాసరావు దంపతులు, మనవడు శేష సుమంత్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో చిత్రలేఖన పోటీలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పుస్తకాల పఠనం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకునే అవకాశం కలుగుతుం దని పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు తెలియ జేశారు.56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భట్టిప్రోలు లోని మాటూరు రామారావు శాఖా గ్రంథాలయం లో నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శనివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహిం చారు.ఈ పోటీలకు బిఆర్ పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జునరావు ఎం పి పి ఎస్(ఉర్దూ) ప్రధానోపా ధ్యాయులు ఖలీలుల్లా,అమ్మిశెట్టి నాగరాజు తదితరుల పర్యవేక్షణలో ఈ చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. పోటీలలో మండలంలోని పలు పాఠశాలల నుండి 36 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ చిత్రకళ నైపు ణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథా యాధి కారి కలపాల సుభాష్ చంద్రబోస్ మరియు పలువురు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం



నగరం, మేజర్ న్యూస్:మండల కేంద్రమైన నగరంలోని గిరిపురంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బీసీ నాయకుడు కాటూరి శివనాగబాబు దంపతులు పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం దేవాలయంలో అయ్యప్పస్వామి అభిషేక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులను ఎంతో అలరించాయి. ఈ సందర్భంగా శివనాగబాబు మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో నెలకొల్పిన ఈ దేవస్థానం పుణ్య క్షేత్రంగా మారింద న్నారు. ప్రతి రోజూ 300 మంది అయ్యప్పలకు అన్నదా నం చేయటం హర్షించదగినదన్నారు. పూజా కార్యక్ర మాన్ని మోర్ల శ్రీనివాసరావు గురుస్వామి నిర్వహించగా, గొడుగు విజయభాస్కరరెడ్డి అభిషేక కార్యక్రమం చేశా రు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం జనసేన పార్టీతోనే సాధ్యం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ సక్రమంగా ప్రజలకి అందాలంటే తెలుగుదేశం పార్టీ, జనసే న పార్టీ లతోనే సాధ్యమని చెరుకు పల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నా రావు అన్నారు. స్థానిక గౌడ పాలెం లోని 236,237 బూతుల కన్వీనర్లు కం దుల వెంకటేశ్వరరావు, నాగుల రామ కృష్ణ ఆధ్వర్యంలో భవిష్య త్ గ్యారెంటీ-బాబు షూరిటీ కార్యక్రమాన్ని శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కలిసి భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ లోని పథకాల ను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. బీసీలు అంతా ఏకతా టిపై ఉండి చంద్రబాబు నాయుడు ను సీఎం చేయాలని ఆయన కోరారు. ఇంచార్జ్ ఎంఆర్కే మూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఈ వైసీపీ పాలకులు కాపులకు కల్పించిన రిజర్వే షన్లు రద్దుచేసి నిరంకుశ పాలన చేస్తుం దని, ఈ వైసీపీ చేస్తున్న అరాచక పాలన రాష్ట్ర ప్రజలంతా తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబా బు, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువ త అధ్యక్షులు ఉప్పాల సాంబశి వరావు, నాగుల తిరుపతిరావు, కందుల వెంకటే శ్వరరావు, పెద్దపల్లి లీలా కృష్ణ, దూల రాజేష్, ఏడుకొం డలు, లచ్చి రామా రావు, తాత సీతయ్య, దేవరకొండ వెంకట్రావు, దాసరి పవన్ కళ్యాణ్, పోతంశెట్టి వెంకీ, గులకారం పవన్, దాసరి కోటయ్య, గులకారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన అవసరం




రేపల్లె, మేజర్‌న్యూస్: ఓటు హక్కు పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ మల్లికార్జున్ రావు తెలిపారు. శనివారం స్థానిక ఏ.బీ.ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మల్లిఖార్జున రావు, కమిషనర్ విజయసారధి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరులకు అవగాహన, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎందుకు కలిగి ఉండాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.ఇందులో భాగంగా 18 సంవత్స రాలు వయసు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవాలి అనే అంశాన్ని వివరించారు. ఓటు హక్కు పొందటం సామాజిక బాధ్యత అన్నారు.మంచి ప్రభు త్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాకపోతే డిసెంబర్ 9వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. రేపల్లె నియోజకవర్గం లో 264 పోలింగ్ బూత్ లు ఉన్నాయని చెప్పారు. ప్రతి బూత్ లోనూ బూత్ లెవెల్ అధికారులు ఓటర్ మార్పులు చేర్పులు తొలగింపులకు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## సంపూర్ణ భూ హక్కు,భూ రక్ష : ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ జగనన్న సంపూర్ణ భూ హక్కు , భూ రక్ష ,స్వామిత్వ అనే కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ సచివా లయంలో జరిగిన గ్రామ సభలో పాల్గొని గ్రామ ప్రజలకు సచివాలయం సిబ్బందికి తగు సూచనలు ,సలహాలను గ్రా మ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ,ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాలలో పోలా కు సర్వే చేయటమే కాకుండా పటిష్టంగా నివాస స్థలా లు కూడా సర్వే చేసి ప్రజలకు శాశ్వత భూ హక్కు కల్పిం చుటకు జగనన్న ప్రభుత్వం ఈ వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు భూ రక్ష స్వామిత్వ అనే కార్యక్రమాన్ని ప్రారంభిం చిందని తెలియ జేశారు. కార్యక్రమాన్ని ఉపయోగిం చుకొ ని ప్రజలు నివాస స్థలాలపై ఉన్న భూ సమస్యలు కూడా పరిష్కరించు కోవచ్చు అని తెలియ జేశారు. సచివాల యం సిబ్బంది ,వాలంటీర్లు గ్రామస్తులకు ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పంచాయతీ సెక్రటరీ, వి ఆర్ ఓ, ఇంజ నీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్‌లతో కమిటీ గ్రా మంలో పర్యవేక్షిస్తారు అని తెలియజేశా రు. కార్యక్ర మంలో పంచాయతీ సెక్రటరీ పి వెంకటేశ్వరరా వు, సచివాల యం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తు లు పాల్గొన్నారు.

## రోడ్ల అధ్వాన పరిస్థితి పై టీడీపీ జనసేన నిరసన



రేపల్లె, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి పరిపాలనలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె జానకి రామయ్య లు ఆరోపించారు. శని వారం రేపల్లె నుంచి తుమ్మల వెళ్లే రహదారిపై తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారులే అధ్వానంగా తయారైన అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని వారు ఆరోపించారు. గ్రామాలలో అంతర్ రహదారుల నిర్మాణం కూడా గాలికి వదిలేసారని అదేమని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని రానున్న కాలంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి వేయటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెడ్డి గ్యాంగ్ పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్సై పులి రాజేష్

కంభం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చెడ్డి గ్యాంగ్ (కరుడు గట్టిన దొంగలు) కదలికలు గమనించినట్లు కంభం ఎస్సై పులి రాజేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మండల ప్రజల కు పలు సూచనలు ఇచ్చారు. అపరిచి త వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో పర్యటించినచో స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని రైల్వే స్టేషన్లలో, బస్టాండ్‌లలో ప్రజలు గమనిస్తూ సంచరించాలని, అనుమా నిత వ్యక్తు లు ఇంటి తలుపులు కొట్టినచో పోలీస్ స్టేషన్లో తెలియజే యాలన్నారు. ఇళ్ల వద్ద చిన్న పిల్లలపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధతో గమనించాలని, తమ సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులోనే ఉంటా మన్నారు. భయాందోళనకు గురయ్యే సంఘటనలు చోటు చేసుకున్నచో పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేయాలని కోరారు. పోలీస్ శాఖ విడుదల చేసిన కొందరు చెడ్డి గ్యాంగ్ ముఖ చిత్రాలను గమనించి జాగ్రత్తగా ఉండమని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు క్విజ్ , ఆటల పోటీలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శనివారం విద్యార్థులకు డిబేట్, క్విజ్, ఆటల పోటీలు నిర్వహించామని గ్రంథాలయాధికారి టీవీ రమణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ సోషల్ మాస్టర్ ఫ్రాన్సిస్, ఎస్ ఉదయ్ కుమార్, పీఈటి సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ సానుభూతి పరురాలి మృతి కి సంతాపం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో 21వ వార్డు కు చెందిన కాటూరి అంక మ్మ శనివారం ఆకస్మికంగా మృతి చెందా రు ఆమె పార్థివ దేహానికి స్థానిక శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరు లు అనగాని శివప్రసాద్ పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.

## టీడీపీ నాయకుని మృతి కి ఎమ్మెల్యే నివాళి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం కనగాల వారిపాలెం గ్రామా నికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయ కులు కనగాల సాంబశి వరావు అకాల మరణానికి చింతిస్తూ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ పూలమాలలు వేసి నివాళు లర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే తరాలకు చంద్రబాబు అవసరం

- వార్డ్ సభ్యురాలు సయ్యద్ మునీరా



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్ : రాబోయే తరాలకు చంద్రబాబు అవసరమని 4వ వార్డ్ సభ్యురాలు సయ్యద్ మునీరా అన్నారు. మండల పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 223 గ్రామ పంచాయతీ 4వ వార్డ్ సభ్యురాలు సయ్యద్ మునీరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి రాష్ట్రానికి మరియు రాబోయే తరాలకు చంద్రబాబు అవసరాన్ని వివరించారు.భవిష్యత్తులో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి రాబోయే పథకాలను వివరించారు. మహిళ,రైతు,యువత, వెనుకబడిన తరగతుల సాధికారత,బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దటానికి తెలుగుదేశం ప్రకటించిన తొలి ఎజెండా అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ కంభం సుధీర్,మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్,పెరికల అజయ్, పోకూరి సురేంద్ర కామాల శ్రీనివాసరావు,సువ్వా బాబురావు, మద్దుల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలే పునాది: ఎంఈఓ మాల్యాద్రి



కంభం, మేజర్‌న్యూస్: పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలే ప్రధాన భూమికలని ఎంఈఓ బి.మాల్యాద్రి, కె.శర్వాణిలు పేర్కొన్నారు. వార్షిక కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సూక్ష్మ ప్రణాళికలను రూపొందించేందుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలను రూపొందించాలన్నారు. పాఠశాల వసతులు, సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం.శామ్యూల్, జి.ఎన్.మనోహర్ రెడ్డి ఆర్పీలుగా వ్యవహరించి ప్రణాళికల తీరుతెన్నులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పీలు, మండల సమన్వయకర్త చిన్ని, పద్మావతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పగిలిపోయి ఉన్న సిమెంట్ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి సార్

- మొరపెట్టుకున్న ఎస్సీ కాలనీ ప్రజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరు పాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ నగర్లోని మంచినీటి బావి రోడ్డు ఈ రోడ్డుకు నిత్యం ఎస్సీ కాలనీ ప్రజలు బాగి వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటూ ఉంటారు. అయితే ఆ వైపు రోడ్డు నుంచి యువతల రోడ్డుకు మధ్యలో అప్పట్లో కాలనీ తూము వేసి ఉన్నారు. అది పూర్తిగా ఆ రోడ్డు పగిలిపోయింది. అయితే అధికారులు పట్టించుకోలేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిపోయి ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని చిలుకూరుపాడు ఎస్సీ కాలనీ ప్రజలు మొరపెట్టుకున్నారు.

# వై ఎస్ ఆర్ సి పి - వై స్టేట్ రిపీట్ కరప్టెడ్ పార్టీ

**వేగేశన నరేంద్ర వర్మ, శివన్నారాయణ**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నేడు బాపట్ల పట్టణం లోని 6వ వార్డ్ లో జనసేన పార్టీ జన సైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్య త్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ 2019 ఎన్నికల తర్వాత రాష్ట్ర భవిష్యత్తు పదేళ్ల వెనక్కి వెళ్లే, ధరలు మాత్రం ఆకాశాన్ని అంటా యి. ఇలా రాష్ట్ర భవిష్యత్తు చల్లా చదరవ దానికి గల కారణం ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం.ఒక పేదవాడు ఈ రాష్ట్రంలో ఉండడానికి నాన్న కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్న, ఇంకా మన ఆంధ్ర ప్రదేశ్ లో కట్టెల పొయ్యిలు మీదే వండు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్యాస్ సిలిండర్ కొనాలి అంటే పేదవాడి వెన్ను వొనికే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిది. అంతేకాకుండా మనం పూరి గుడిసెలో ఉన్న అపార్ట్మెంట్ కి వచ్చేంత కరెంట్ బిల్లు వస్తుంది. బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ ఓట్ల కోసం రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ మేనిఫెస్టోలు తయారు చేస్తుంటే, వాట న్నిటికీ భిన్నంగా ప్రజల కోసం , యువత కోసం, పేద బలహీన వర్గాల కోసం ,ప్రజా సేయసు దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన మేనిఫెస్టో మన తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి మేనిపెస్టో.మన ప్రభుత్వం, మన తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన మరునాడు నుండే పేదవాడి భారం తీర్చేలా 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది.

# జిల్లా స్థాయిలో ఎంపికైన "పశుసంవర్ధని దానామృతం" ప్రాజెక్టు



నగరం, మేజర్‌న్యూస్: 31వ నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో మండల పరిధిలోని చినమట్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కె. భవ్యశ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 16న జిల్లా స్థాయిలో జంధ్రపేట బివి & బిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో తక్కువ ఖర్చుతో 365 రోజులు పశువులకు గడ్డి, దాణా రూపంలో పాడి రైతులకు ఉపయోగపడే "పశుసంవర్ధని దానామృతం" ప్రాజెక్టును ఈ పాఠశాల విద్యార్థిని రూపొందించగా జిల్లా స్థాయిలో ఎంపికయ్యింది. ఈ దానామృతాన్ని తినడం వలన పశువుల్లో పాల ఉత్పత్తితోపాటు పాల శాతం అధికమౌతుం దని మెంటార్‌గా వ్యవహరించిన టీచరు సంధ్యారాణి చెప్పారు. శనివారం పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, మెంటార్‌లను పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ, ఉపాధ్యాయులు సాంబ శివరావు, ఇమాముద్దీన్ ఖాదరి, వెంకటేశ్వర్లు, రహమత్ అలి బేగ్, సురేష్, కిషోర్, కుమారస్వామి, వేణుబాబు, రాకేష్, సుబ్రహ్మణ్యం, నజీర్, శ్రీనివాసరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:కంటి చూపు పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు అన్నారు. శనివారం వేమూరు మండలం చావలి గ్రామంలో 106 మంది లబ్ధిదారులకు కంటి అద్దాలను షాలేంరాజు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని, శిబిరంలో అనేకమందిని వైద్యులు పరిక్షించగా, 106 మందికి కంటి చూపు దోషం ఉన్నట్లు నిర్ధారించారని తెలిపారు.వారికి వైద్య చికిత్సలు అనంతరం ఈరోజు వారందరికీ అద్దాలు ఇవ్వటం జరిగిందన్నారు.గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో కూడా కొల్లూరు,ఆలపాడు, లంక గ్రామాలలో కంటివైద్య శిబిరాలు, వైద్య శిబిరాలు,వేసవి సందర్భంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఆ పన్నులను ఆదుకునేందుకు గ్రేస్ ఫౌండేషన్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని షాలెం రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ ఏపీ ఇంచార్జ్ యన్నం సురేష్,కూచిపూడి సురేష్,కంచర్ల నాని తట్టుకూరి మునసయ్య, సోమరౌతూ సాంబయ్య,దోవా మంగేశ్వరరావు, బుల్లెద్దు అశోక్, జంపాని రవి గౌడ్ పాల్గొన్నారు.

# కమలా కాన్సెప్ట్ స్కూల్లో రోడ్డు భద్రతపై అవగాహన




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమల కాన్సెప్ట్ స్కూల్ నందు రవాణా శాఖ మార్కాపురం వారు రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్, రవాణా శాఖ అధికారి(ఆర్‌టిఓ) బి.అమర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. మాధవరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు 50 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, అటెండెంట్లు 30 మంది పాల్గొన్నారు. రోడ్ భద్రతపై ఆర్‌టిఓ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ మీద అవగాహన కలిగి ఉండాలని వారి తల్లిదండ్రులను కూడా భద్రతపై సూచనలు ఇవ్వాలని, చదువు మీద ధ్యాస ఉండాలని చెడు వ్యసనాలకి అలవాటు చేసుకోరాదని సూచనలు చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని, మోటార్ సైకిల్ మీద వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు కంపల్సరిగా పెట్టుకోవాలి అని చెప్పారు. అతివేగంగా వాహనాలు నడపవద్దని, మద్యం మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదని అలా సేవించి వాహనాలు నడిపితే కేసులు బుక్ చేసి జైలుకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని, వాహనానికి సంబంధించిన పత్రాలు కరెక్ట్‌గా ఉండాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ సైన్స్ చూపిస్తూ వాటిపై అవగాహనా పరిచారు. అలాగే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ వాహనాలు కండిషన్లో పెట్టుకోవాలని కండిషన్లో లేని వాహనాలూ రోడ్డుపై నడపకూడదని, లైసెన్సులు లేని వ్యక్తులు వాహనాలు నడపకూడదని, అలా నడిపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రావెల్, మట్టి తవ్వకాలు అక్రమంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మర్లపాడు గ్రామంలోని సర్వే నెంబర్ 388ఏ 388.00తో పాటు కందులూరు గ్రామంలోని సర్వే నెంబర్ 420,ఏ 110.00 అలాగే కొణిజేడు గ్రామంలో సర్వే నెంబర్ 769,ఏ 390.00 కొండా పోరంబోకు భూములలో గ్రావెల్, మట్టి తవ్వకాలు రవాణా చేయుటకు గనులు భూగర్భ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేవని తహసిల్దార్ కే.సంజీవరావు తెలిపారు. అనుమతులు లేని ప్రదేశమునందు గ్రావెల్, మట్టి తవ్వకాలు అక్రమంగా రవాణా జరిపిన వారిపై ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి ప్రకారము 1966 ప్రకారం సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన శిక్షార్హులని తాసిల్దార్ కే.సంజీవరావు తెలిపారు.

## దేవాలయంలో ఆనందబాబు పూజలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: అమృతలూరు మండలం తెలుగుదేశం పార్టీ మరియు కూచిపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని,వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులనుండి విముక్తి పొందాలని,మరలా ముఖ్యమంత్రి అవ్వాలని కూచిపూడిలోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారికి జరిగిన అభిషేకం,పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 5వ రోజు గ్రంథాలయ వారోత్సవాలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి గ్రంథాలయంలో ఐదవ రోజున గ్రంథాల వారోత్సవాలు నిర్వహించినట్లు గ్రంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మీనరసమ్మ తెలిపారు. శనివారం 56వ జాతీయ భాగంగా పాఠశాల విద్యార్థులచే వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయం అలవాటు చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో జ్ఞానశక్తి పెంపుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ వారోత్సవాల్లో వారం రోజులు పాటు గ్రంథాలయ పాలకురాలు నిర్వహించిన కార్యక్రమం శ్రద్ధతో ఓపికతో ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడింది

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ముత్తుముల





గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ జగన్ సర్కార్ పై మొండిపడ్డారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, దిగువమెట్ట గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి, ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా చంద్రబాబుకి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, కాపు నాయకులు కమతం శ్రీను, దేరంగుల కొండయ్య, స్థానిక టీడీపీ నాయకులు దేవరకొండ రవణమ్మ, ఆవుల లక్ష్మీదేవి, తమ్మినేని వెంకటరావు, చింతల చెన్నరాయుడు, టంగుటూరి వెంకటేశ్వర్లు, ఆర్లగడ్డ హుస్సేని, కామసాని శ్రీను, మేడం వెంకటేశ్వర్లు, విట్టా శ్రీను, మండ్ల శ్రీను, నరసింహులు, గందె కామేశ్వరరావు, మీనిగ ఖాదరయ్య, యర్రబోయిన శ్రీను, పి. భాస్కర్, కాట్రవత్ శ్రీనివాస నాయక్, లాలు నాయక్, రామ నాయక్, రామకృష్ణ నాయక్, కాట్రవత్ శివ నాయక్, కంచర్ల కిరణ్, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది..?

## టిడిపి కన్వీనర్ ముత్తిరెడ్డి వెంకటరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీల పిలుపు మేరకు కనిగిరి టీడీపీ ఇంచార్జి డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది' అనే కార్యక్రమంను మొగల్లూరు



పంచాయతీలోని చీర్లదిన్నె రోడ్‌లో భారీగా గుంతలు ఉన్న ఆర్ అండ్ బిలో నిరసన తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తాతపూడి ప్రవీణ్, మండల పార్టీ నాయకులు కొండు విజయభాస్కర్ రెడ్డి, ఆవుల మాల కొండా రెడ్డి, మౌలాషా, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొప్పారాజు లక్ష్మీ నారాయణ, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు సోమిశెట్టి సుబ్బారావ్, శ్రీనివాసులు రెడ్డి, పల్నాటి గోపాల్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, పోకల పుల్లారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, ఇస్మాయిల్, పెదకాశయ్య నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు మద్దాళికి రాజీవ్‌గాంధీ స్ఫూర్తి సేవా పురస్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ,శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దాళి మాధవరావు చేసిన సేవలను గుర్తించి భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్ఫూర్తి జాతీయ సేవా పురస్కారాన్ని ఆదివారం అందుకోనున్నారు. హైదరాబాద్ గ్రేస్ ఫౌండేషన్ మరియు లిటిల్ చాంప్స్ అకాడమి ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆంధ్రకేసరి కాలేజిలో ఆదివారం జాతీయ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదగా అందుకోనున్నట్లు మద్దాళి మాధవరావు తెలిపారు.

# పాటిమీదపాలెంలో వరి రైతులకు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని పాటిమీద పాలెం గ్రామంలో ఫార్మర్ ఫీల్డు స్కూల్ నిర్వహణ కొరకు ఎంపిక చేయబడిన రైతు చీదర్ల కోటయ్య పొలంలో "ఫార్మర్ ఫీల్డు స్కూలు" రెండవ వారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని (డి.ఆర్.సి.)జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాదికారి వి.వి.శేషమ్మ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ వారం, వారం జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో అందరు రైతులు పాల్గొనటం వల్ల సాంకేతిక సమాచారం మరియు మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలుసుకొని వారు సాగుచేసే పొలంలో పాటించి ఖర్చు తగ్గించుకోవడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చునని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాదికారి వి.వి.శేషమ్మ మాట్లాడుతూ 5 శాతం వేపగింజల కషాయం తయారీ, దాని ఉపయోగాలు అజోల్లా, జీవన ఎరువు ఉపయోగాలు, వరిలో



జింకుధాతు లోపం, ఉల్లికోడు లక్షణాల నివారణ, జీవశిలీంద్ర నాశిని వాడే విధానం (సుడోమోనిస్ ఫ్లోరిసెన్స్) ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. లింగాకర్షలే బుట్టకు చీదర్ల కోటయ్య గారి వరి పొలంలో అమర్చి మిగిలిన రైతులకు అవగాహన కల్పించటం జరిగింది. అనంతరం వరి పొలాలు పరిశీలించి ఉల్లికోడు సమస్యను గమనించి నాట్లు వేసిన 10–15 రోజుల లోపల ఫిప్రోనిల 0.3 శాతం గుళికలు ఎకరానికి 10 కిలోల చొప్పున వేయమని తెలిపారు. పంటపై ఉల్లికోడు గమనించిన వెంటనే ఫిప్రోనిల్ 400 మి.లీ ఒక ఎకరానికి పిచికారీ చేయవలసినదిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ.శృతి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో లూయిస్ మండే డాగురే జయంతి వేడుక

పొదిలి,మేజర్‌న్యూస్ : కెమెరా సృష్టికర్త శ్రీ లూయిస్ మండే డాగురే 236వ జయంతి సందర్భంగా పొదిలి ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



వేడుకలు జరిగాయి. డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ చక్రవర్తి చేతుల మీదుగా పండ్లు, రొట్టెలు రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు యద్దనపూడి బ్రహ్మం, వైఎస్ ప్రసిడెంట్ షేక్.కాశీంసైదా, సెక్రటరీ ఎడవల్లి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ షేక్.అబ్దుల్, గౌరవాధ్యక్షులు సురేష్, షఫీ, షాకిర్, ధర్నాసి నరేంద్ర, వెంకి, శ్యాంబాబు, రాజేష్ పాల్గొన్నారు.

# రైజ్‌లో ముగిసిన వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్ నందు గత మూడు రోజులుగా సియస్ఇ అనుబంధ విభాగాలకు చెందిన ఇంగినీరింగ్ నాల్గవ సంవత్సరము చదవుచున్న



విద్యార్థులకు వర్క్ షాప్స్ ను నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంతరావు తెలియచేశారు. ఇంజినీరింగ్ నాల్గొవ సంవత్సరము చదువుచున్న విద్యార్థులకు పైథాన్ విత్ డ్జాన్గో అను అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా బి.కిరణ్ కుమార్, (నరేష్ టెక్నాలజీ, కన్సల్టెన్స్ సర్వీసెస్ సీనియర్ ట్రైనర్), గుంటూరు నుండి విచ్చేసి ప్రస్తుత రోజులలో ఫుల్-స్టాక్ డెవలపర్లకు వెబ్సైట్ను అభివృద్ధి చేయడంలో భారీ అవకాశాలు ఉన్నాయి. ఆ దృష్టిలో, మేము డ్జాన్గోని ఉపయోగించి పైథాన్లో ఫుల్-స్టాక్ డెవలప్మెంట్పై 3-రోజుల వర్క్షాప్ నిర్వహించాము.




ఈ 3-రోజుల వర్క్షాప్లో విద్యార్థులు పైథాన్ని ఉపయోగించి వెబ్ అప్లికేషను ఎలా రూపొందించాలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు విద్యార్థులకు యూనివర్సిటీ సిలబస్‌తో పాటు ఈ లాంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లులో విద్యార్థులు పాల్గొని వారిచ్చే శిక్షణ ద్వారా ఎన్నో ముఖ్య విషయాలను నేర్చుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిఎస్ఇ విభాగాధిపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 39వ డివిజన్ నేతలతో బిఎన్ సమావేశం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గల నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో పేర్ణమిట్ట పరిధిలో గల 39 వ డివిజన్ టిడిపి నాయకులతో శనివారం సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో ఉన్న పతి బూత్‌లలో ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటికప్పుడు పగడ్బందీగా



పరిశీలించు కోవాలని అన్నారు. బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంను నిర్వహించి టీడీపీ మ్యానిపేస్టలో ఉన్న పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇంచార్జి వివరం గోవింద్, యూనిట్ ఇంచార్జిలు మలగా వెంకట్రావు, పెసల శ్రీనివాసరావు, బూత్ ఇంచార్జిలు షైక్ అమానుల్లా, కల్లూరి వెంకటేశ్వర్లు, మంచా శ్రీనివాస్ బాబు, అన్నబత్తిన కృష్ణ, రాయిని సుధాకర్ బాబు, కొమ్మినేని హరీష్, పఠాన్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బద్రి నారాయణ

సంతనూతలపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతల పాడులో శనివారం జరిగిన వివాహ రెస్పెక్షన్ వేడుకలలో నూతన వధూవరులైన కొప్పోలు సుమంత్ దేవ కరుణలను ఒంగోలు గెలాక్సీ



గ్రానైట్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త సలువాది బద్రి నారాయణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఆశీర్వదించారు. గ్రామ నాయకులు కొప్పోలు శ్రీనివాసరావు కుమారుడు కోడలైన సుమంత్ దేవ కరుణలను పలు పార్టీ నాయకులు పలు గ్రామస్తులు ఆశీర్వదించారు. మండల వైసీపీ జేఎసిఎస్ కన్వీనర్ దుంపా యలామందారెడ్డి, వైసీపీ నాయకులు కత్తినేని శ్రీనివాసరావు, ఏఎంసి వైస్ చైర్మన్ జి.పాండురంగారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్ బాబు, వాసవి క్లబ్ అధ్యక్షులు జి.బద్రి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ప్రకాశాన్ని కరువు జిల్లాగా ప్రకటించాలి

## మీడియాతో డిసీసీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒంగోలు రురల్ మండలం, సిటీ సమన్వయ కమిటీ సమావేశాన్ని డీసీసీ కార్యాలయంలో నిర్వహించారు. రురల్ మండల అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఈదా అతిథిగా హాజరైన పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఈదా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 38 మండలాలలో కరువు విలయ తాండవం చేస్తుందన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందని కనుక అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఈదా డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాలో, నియోజకవర్గంలో కరువు తాండవిస్తున్నా, జిల్లాలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు చీమకుట్టినట్టుగా లేదని, ముఖ్యంగా ఈ ప్రాంత రైతులు సాగర్ ఆయకట్టు చివరి భూములు కనుక వర్షాధారంపై ఆధార పడి పంటలు వేశారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన ఏర్పాట్లు చెయ్యని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద యెత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఒంగోలు మండల కమిటీలను, బూత్ కమిటీలను త్వరగా ఏర్పాటు చేసుకొని ఇంటింటికి కాంగ్రెస్ పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వ యకర్తలు వుద్దండి మల్లికార్జునరావు, ఎస్‌కె రసూల్, కొప్పోలు సుబ్బారావు, ఉంగరాల శ్రీను, సుదర్శి రవి, నాయుడు సామ్యేల్, తదితరులు పాల్గొన్నారు.

# గోతుల ఆంధ్రప్రదేశ్‌కు దారేదిలో జయంతిబాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొష్టాలు సెంటర్ నుండి సీతారాంపురం గ్రామంలోకి వెళ్లి రోడ్డునందు శనివారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నున్నా బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది? కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయంత్ బాబు, బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ఇతర రాష్ట్రంల వారు పెట్టినపేరు 'గుంతల ఆంధ్రప్రదేశ్' అని, కళ్ళకు గంతలు కట్టుకున్న వైసీపీ పాలకులకు రోడ్లపై గుంతలు కనిపించట్లేదా? అని వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెల రేగారు. సీతారాంపురం గ్రామ కొష్టాలు సెంటర్ నుండి గ్రామంలోకి ఉన్న తారు రోడ్డు 1.8 కిలోమీటర్లు ఉందిని, ఇది నిత్యం 6 గ్రామాల ప్రజలు రాక పోకలు సాగిస్తారని, అయితే 1.8కిలోమీటర్ల రోడ్‌లో ప్రతి నాలుగు అడుగులకి ఒకగుంట చొప్పున ఉన్నందున ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రస్తుత పాలకులకు ఇది కనపడట్లేదా? వారికి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం తప్ప బాగు చేద్దాం అన్న ఆలోచన రాక పోవటం సిగ్గుచేటు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మారెళ్ళ హరి కుమార్, గ్రామ సర్పంచ్ మండవ శివానందరావు, యూనిట్ ఇన్చార్జి మండవ గోపీచంద్, మండల తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బావరపు ప్రభాకర్ రావు, దొడ్డవరప్పాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు ముల్లూరి మురళి, క్లస్టర్ ఇంచార్జి దేవాబత్తిన ప్రసాదరావు, యువత కార్యదర్శి కొండ్రగుంట రమేష్ బాబు, గడియ పూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతల శ్రీనివాసరావు, మద్దిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కడియాల రఘుబాబు, బీసీ నాయకుడు వేల్పుల నాగరాజు, ఎస్కే నూరు, జనసేన మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి అంగలకుర్తి నరసింహారావు, గ్రామస్తులు, తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జార్జి కళాశాలలో ఘనంగా మొదటి సంవత్సర విద్యార్థుల ఆగమన వేడుకలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్, డిప్లమా, ఐటిఐ మొదటి సంవత్సర విద్యార్థుల ఆగమన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తొలుత కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ ఆదిమూలపు శామ్యూల్ జార్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ అంజి రెడ్డి మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ముఖాలు చాలా ఆనందంగా వున్నాయని అయితే ఈ ఆనందం జీవితాంతం వుండాలంటే నిర్విరామ కృషి, పట్టుదల, సాధించాలనే దీక్ష అవసరమని తెలియచేశారు. విద్యార్థులు అన్ని రకాల నైపుణ్యాలు లేకపోయినా ఏవైనా రెండు లేదా మూడు రకాల నైపుణ్యాలను క్షుణ్ణంగా అందిపుచ్చుకొని వాటిలో ప్రావీణ్యాన్ని పొందవలసి వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.ఎన్ రాజు విచ్చేసి చదువులతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పొందుపరచుకోవాలని తెలియచేశారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ మాట్లాడుతూ కళాశాలలో అందుబాటులో వున్న అన్ని రకాల వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తును నిర్మించు కొవాలని తద్వారా కళాశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకోవాలని తన సందేశంలో తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ అకడమిక్ డాక్టర్ ఎం.మస్తానయ్య, కార్యక్రమ కోర్డినేటర్ విజయ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారులపై జెడ్పిటిసి గుంటక ఆగ్రహం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రెవెన్యూ అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి ఎందుకు రావడం లేదని గ్రామాల్లో సర్వే చేసేటప్పుడు ప్రజలకు తెలియకుండా భూములు ఎలా సర్వే చేస్తారని ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంతి వెలుగు పథకాల గురించి గ్రామాల్లో సర్పంచ్‌కి చెప్పి ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రజల కోసం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను ప్రచారం చేయడంలో అలసత్వం మంచిది కాదని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగా ఉండడం లేదని తల్లిదండ్రులు అడిగితే మీ పిల్లలకు టీసీలు ఇచ్చి పంపిస్తామని అన్నారని తెలిపారు. ఎంఈఓ దాస్ ప్రసాద్ అటువంటిది ఏమీ లేదని ఒకవేళ ఆ విధంగా జరిగి ఉంటే సమస్య రాకుండా పరిష్కరిస్తామని తెలిపారు. జెడ్పిటిసి గుంటక మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి రానివారికి నోటీసులు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీలు భారతి, మేరీ పుష్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి విద్యుత్, వైద్యం, వెలుగు, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలినేనిని కలిసిన దుంప అనిల్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి ఒంగోలు శాసన సభ్యులు బాలిని శ్రీనివాస్ రెడ్డి సింగరాయకొండ రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ భక్తుల అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలకు వచ్చిన సందర్భంగా జరుగుమల్లి వైసిపి నాయకుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు.

వీరితోపాటు వావిలేటిపాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# వైసిపిని వీడి టిడిపిలోకి అంబేద్కర్ కాలనీ వాసులు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోరి ఇనమనమెళ్ళురు ఎస్సీ కాలనిలో (అంబేద్కర్ కాలని) పలువురు బిఎన్ విజయ్ కుమార్ సమక్షంలో శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీలో చేరారు. జగన్ మోహన్ రెడ్డి చేతకాని పాలనపై అసంతృప్తితో యువకులు, కొండూరు ప్రభాకర్ రెడ్డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తాబేటి వెంకటరావు, పులి వెంకటేశ్వర్లు, పాలేటి రవి, దారా సామ్యేలు, తాబేటి చిన్న వెంకట్రావులు ఇనమనమెల్లూరు గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకుడు కొండూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరిని బిఎన్ విజయ్ కుమార్ తెలుగుదేశం కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈసందర్భంగా బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ఇనమన మెల్లూరు గ్రామంలో రాబోయే 2024లో జరుగు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, అత్యధికమెజార్టీతో విజయకేతనం ఎగిరించుటకు గ్రామ తెలుగు దేశం పార్టీ గ్రామ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ఏకతాటిపై నడిచి ఇనమనమెల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడించుటకు అందరూ సమిష్టిగా కృషి చేయవలసిందిగా కోరారు.

# ట్రై సైకిల్ అందచేసిన బూచేపల్లి



దర్శి మేజర్‌న్యూస్: మండలంలోని తానా చింతల గ్రామానికి చెందిన వికలాంగుడికి ట్రైసైకిల్‌ను బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అంద చేశారు. ఆగ్రామానికి చెందిన మెట్టెల అక్కేశ్వరరావు కుమారుడు వికలాంగుడు. గతంలో ఆ గ్రామం లో శివ ప్రసాద్ రెడ్డి పర్యటిస్తుండగా తనకు వీల్ ఛైర్ సైకిల్ ఇప్పించాలని మాజీ శాసన సభ్యులను వికలాగుండు అడిగారు.

బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విల్ ఛైర్‌ను శనివారం అందచేశారు. విల్‌ఛైర్‌ను అందించిన బూచేపల్లి కుటుంబానికి వికలాంగుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# దర్శిలో పోలీసులు ముమ్మర తనిఖీలు

దర్శి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలకు సైతం గంజాయి, మత్తు పదార్ధాలు రవాణా జరుగుతుంది. కొందరు సులభరీతిలో, తక్కువ సమయంలో డబ్బులు ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశ తో మత్తు పదార్ధాలను అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు దొరికి తమ జీవితాలు నాశనం చేసుకోవటంతోపాటు గంజాయి, మత్తు పదార్ధాలను ప్రజలకు అలవాటు చేసి వారి జీవితాలను కూడా నాశనం చేస్తున్నారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని శివరాజ్ నగర్‌కు చెందిన శ్రీను అనే యువకుడు విశాఖ మన్యం ప్రాంతం నుంచి గంజాయి తరలిస్తూ గురువారం తుని పోలీసులుకు దొరికాడు. అతను గతంలో కూడా గంజాయి తెచ్చి చిన్న చిన్న పొట్లాలు రూపంలో విక్రయలు జరిపినట్లు పోలీసులు విచారణలో వెల్లడి అయ్యింది. దీనితో జిల్లా ఎస్పి మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు దర్శిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున డిఎస్పీ టి.అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దర్శి మండలంలో ఆటోనగర్ నందు దర్శి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, దర్శి ఎస్సీబీ సీఐ సుందరరామయ్యా, దర్శి సిఐ జె.రామకోటయ్య, దర్శి సర్కిల్ ఎస్సైలు రామకృష్ణ, తాళ్లూరు యస్ ఐ లు సిబ్బంది కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆటోనగర్ నందు గంజాయి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి అనే ఉద్దేశంతో ఉదయాన్నే నాలుగు గంటలకు సుమారు 60 మంది సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 21 బైకులు మరియు నాలుగు ఆటోలను సీజ్ చేసినట్లు సి. ఐ జె. రామకోటయ్య తెలిపారు. ఆటో నగర్ వాసులును సమావేశపరిచి గంజాయి, ఇతర మాదకద్రవ్యాల యొక్క దుష్ప్రభావాలను వారికి తెలియపరచి దాని పరిణామాలు దాని వల్ల జరిగే నష్టాలను వాళ్లకి



తెలిపారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నవి చక్కగా గౌరవంగా బతకాలని సెబ్ సిఐ సుందర రామయ్య కోరారు.

గంజాయి అమ్మితే పీడీ యాక్ట్ కేసులు

గంజాయి, మాదక ద్రవ్యలు విక్రయించిన, కల్గినా వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని సిఐ రామకోటయ్య అన్నారు. సీజ్ చేసిన వాహనాలను సరైన ధ్రువ పత్రాలు చూపిస్తే వాహనాలు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని తప్పుడు దారుల్లో నడవవద్దని కోరారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరిన శంకరరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అమర్తలూరు మండలం గోవాడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కాట్రగడ్డ శంకర్రావు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. శంకర్రావుకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక మాజీమంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు.ఈ కార్యక్రమంలో అమర్తలూరు మండల, గోవాడ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి శనివారం జన్మదిన వేడుకలు ఘనంగా సింగరాయకొండలో నిర్వహించారు. ఈ వేడుకలకు జరుగుమల్లి వైసిపి నేతలు జరుగమల్లి పంచాయతీ ఉప సర్పంచ్ దుంప అనిల్ కుమార్ రెడ్డి, ఒంగోలు నగర విభాగ అధ్యక్షురాలు పళ్ళ అనురాధ, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, వైసీపీ యువ నాయకుడు కే.ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అంటూ ఉన్నతమైన ఇంకా పదవులు పొందాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా కేక్‌ను జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డిని కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.

## ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ కార్డులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పశుపోషకులకు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న పశు ఆరోగ్యసంరక్షణ కార్డులను ఇంటి వద్దకే వచ్చి అందించడం జరుగుతుందని జెడిఎ బేబీ రాణి సూచించారు. శనివారం పోతవరం గ్రామంలో పశు ఆరోగ్య సంరక్షణ కార్డుల అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడిఏ బేబీ రాణి మాట్లాడుతూ డిసెంబర్ 31 లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశుపోషకులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. 4 నుండి 8 నెలల వయసు కలిగిన పడ్డదూడలు పెయ్యదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నా రు.

## పోటీ పరీక్షలతో సృజనాత్మకతను వెలికి తీయవచ్చు

దర్శి, మేజర్‌న్యూస్: పోటీ పరీక్షలు ద్వారా విద్యార్థులలో దాగి ఉన్నా సృజనత్మకతను వెలికి తీయవచ్చు అని గ్రంధపాలకరాలు విజయ కుమారి అన్నారు. ఈ నెల 14 నుండి 20వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పాటల పోటీలు, ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలో 75మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు గ్రంధాలయంలో పుస్తకాలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. పుస్తక పఠనం మంచి అలవాటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామికి గోటి తలంబ్రాలు ప్రారంభం

మార్కాపురం, మేజర్‌న్యూస్: రానున్న బ్రహ్మోత్సవాల్లో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి గోటి తలంబ్రాలను భక్తుల సహకారంతో స్వామివారికి సమర్పించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు తెలిపారు. మార్కాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి రానున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హిందూ చైతన్య వేదిక మార్కాపురం ఆధ్వర్యంలో గోటి తలంబ్రాలు అందించే కార్యక్రమాన్ని నేడు ప్రారంభించారు. మొదట ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు వడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అప్పనాచార్యులు మాట్లాడుతూ ప్రముఖ దేవాలయమైన భద్రాచలం తరహాలో మార్కాపురం పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే కళ్యాణానికి గోటి తలంబ్రాలను అందించే మహోత్తర కార్యక్రమాన్ని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రారంభించడం ఆనందదాయకమని, గోటి తలంబ్రాల కొరకు వడ్లు కావాల్సిన వారు



ఆలయంలో సంప్రదించాలని కోరారు. భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈవో శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యుల సహకారంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. వడ్లు తీసుకున్న వారు తిరిగి దేవాలయంలో అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో గొలమారి శ్రీనివాస రెడ్డి, హిందూ చైతన్య వేదిక ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షులు తానుగుండ్ల వెంకటేశ్వర రెడ్డి, నగర అధ్యక్షులు శ్రీధర సాయి సుబ్బారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణం లావణ్య, సభ్యులు ఉదయ్ పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మేధస్సు పెంపొందుతుంది



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను చదవడం నేర్చుకోవాల న్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలన్నారు. ఇష్టంతో కష్టపడి చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరా లను అధిరోహించాలని సూచించారు. ఇరుముడి తెలుగు ఉపాధ్యాయులు గాదంశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ కవితా జ్ఞానం విన్నా చదివిన మంచి విజ్ఞాన దాయకమే అవుతుందన్నారు. చిరిగిన చొక్కా వేసుకొని అయినా మంచి పుస్తకం కొనుక్కోమని పెద్దలు చెప్పిన విధంగా పుస్తకాలను చదవడం చిన్ననాటి నుండి అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు ఏ.ప్రసాదు, జమ్ముల వెంకటేశ్వరరావు,రఘు,విద్యార్థులుపాల్గొన్నారు.

# గుంటలు పూడ్చలేని అసమర్ధుడు జగన్

దర్శి, మేజర్‌న్యూస్: రోడ్డులపై పడిన గుంతలు పుడ్చాలేని అసమర్ధ ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతానని అనటం దెయ్యాలు వేదాలు వాళ్ళించినట్లు నేనని టీడీపీ, జనసేన నాయకులు అన్నారు. గుంతలు ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు జగన్‌పై ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి చేస్తే నాలుగున్నర సంవత్సరాలు అయిన రోడ్డు పై పడిన గుంతలు పుడ్చాలేని అస్మార్ధడు జగన్ అని ఆయనను ప్రజలు చిదరించుకుంటున్నారని వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి ఆదేశాల మేరకు ఇరు పార్టీల సారథ్యంలో దర్శి నియోజకవర్గంలోని రాజంపల్లి నుండి బొద్దికూరపాడు వెళ్లు గుంతలమయమై అధ్వన్నంగా ఉన్న రహదారిలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేదిఅంటూ వై ఎపి హేట్స్ జగన్ అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రాష్ట్రంలో రహదారులు అధ్వన్నంగా తయారయ్యాయని, వైసీపీ పాలకులు



అభివృద్ధిని వదిలేసి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయడానికే సమయం వెచ్చిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొర్రె సుబ్బారెడ్డి, నాయకులు వెలుగొండారెడ్డి, దామా కృష్ణ, నారాయణ స్వామి, క్లస్టర్ ఇంచార్జి రూపినేని రామారావు, జనసేన దర్శి పట్టణ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, పార్టీ నాయకులు పుప్పాల పాపారావు, ఉప్పు అంజి, ఉల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీ కొని ఆర్‌బికే చైర్మన్‌కు గాయాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో బైపాస్ రోడ్ ఆక్సిడెంట్స్ అడ్డాగా మారింది. జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ ఆదేశాల మీద పోలీస్ వారు తీసుకుంటున్న చర్యలు, నో యాక్సిడెంట్ కార్యక్రమాలు కూడా వృధా ప్రయాస అనిపిస్తుంది. చీరాల- వేటపాలెం మధ్య శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు కావూరి రమణా రెడ్డి, మరొక వ్యక్తి తీవ్ర గాయల పాలయ్యారు. బైక్ పై ప్రయాణించు వారికీ ఆటో ఢీ కొనడంతో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. ప్రస్తుతం వీరు చీరాల వైద్యాశాలకు పోలీసులు తరలించినట్లు తెలిపారు.

# నిధులు కేటాయింపులో ఎమ్మెల్యే జోక్యంపై అభ్యంతరం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ తీర్మానం చేసి అన్ని గ్రామాలకు నిధులను సమానంగా కేటా యించి తీర్మానం ఆమోదానికి పంపించగా ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్ బాబు తన ఇష్ట ప్రకారం ఐదు గ్రామాలకు 60 లక్షలు నిధులను వినియోగించాలని ఆదేశాలు జారీ చేయడంపై మండల సర్వసభ్య సమావేశంలో నిరసన వ్యక్తం అయింది.మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమా వేశం ఎంపీపీ నలమలపు అంజమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తొలుత సమావేశంలో వివిధ శాఖల అధి కారులు తమ నివేదికలను వివరించారు ఆయా శాఖల పని తీరుపై చర్చించారు. అనంతరం మండలానికి కేటా యిం చిన 60 లక్షల రూపాయలు 12 మంది ఎంపిటీసీలకు ఒక్కొ క్కగా గ్రామానికి 5 లక్షలు చొప్పున కేటాయిస్తూ ఎంపీపీ నలమలపు అంజమ్మ తీర్మానం అందించి తీర్మానాన్ని జిల్లా పరిషత్ సీఈఓ కి ఉపాధి అధికారులకు పంపించారు. స్థానిక ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ బాబు ఎంపీడీవో జయమణి తో మాట్లాడి ఆమోదానికి పంపించిన తీర్మానాలను వెనకకు రప్పించి మాచవరం గ్రామానికి 20 లక్షలు, అమ్మనబ్రోలుకు పది లక్షలు, మరో మూడు గ్రామాలకు మిగిలిన 30 లక్షలు వినియోగించేలా ప్రత్యేక తీర్మానం చేసుకొని పంపిం చాల్సిందిగా ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో మండల సర్వసభ్య సమా వేశంలో ఎంపీడీవో చేయమని ఎమ్మెల్యే ప్రతిపాదనను తెలియజేయడంతో ఎంపీపీ నల్లమలపు అంజమ్మ ఎంపిటీసీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొద్దిసేపు సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మండల పరిషత్ కార్యాల యానికి మంజూరైన 60 లక్షల నిధులను 12 గ్రామాలకు ఎంపిటీసీ సభ్యుల ఆమోదంతో ఒక్కో గ్రామానికి 5 లక్షలు కేటాయించి అంద రికీ న్యాయం జరిగేలా ప్రతిపాదన సిద్ధం చేసి ఆమోదానికి పంపించడం జరిగిందన్నారు తీరా ఎమ్మె ల్యే సుధాకర్ బాబు తన ఇష్టారా జ్యంగా ఎంపీపీ మం డల పరిషత్ సభ్యుల నిర్ణయానికి వ్యతిరేకంగా నియంతల వ్యవ హరించి ఆమో దానికి వెళ్లిన తీర్మానాలను వెనక్కు పంపిం చడం సరికాదన్నారు.

## బ్రిడ్జి నిర్మానికి ఎంపిపి భూమిపూజ

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి మండల పరిషత్ నిధులు 50 లక్షల రూపాయలతో రామచంద్రాపురం సచివాలయ పరిధిలోని జి.ఎల్.పురం-



రామచంద్రాపురం బ్రిడ్జి నిర్మాణానికి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల వైఎస్సార్‌పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, తిరుపతిస్వామి, సొసైటీ అధ్యక్షులు కడియాల మల్లిఖార్జునరావు, సుంకర శ్రీనివాసరావు, కత్తి రమణారెడ్డి, ఎం.వెంకట్రావు, బాలాజీ, నల్లూరి చంద్రరావు, కొల్లూరి శివనారాయణ, వైఎస్సార్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లపై పూర్తి శిక్షణ పొందాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: మహిళలు తమ జీవనోపాధికి మెరుగు ఎర్చుకునేందుకు కట్టు మిషన్ల శిక్షణ ఎంతో దోహదపడుతుందని మండల రెవిన్యూ అధికారిణి సంధ్య శ్రీ సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల ఆధ్వర్యంలో తానా పౌండేషన్(యుఎస్ఏ) ప్రతినిధి కొల్లా అశోక్‌బాబు ఆర్ధిక



సహకారంతో శనివారం కుట్టు మిషన్‌ల శిక్షణా శిభిరాన్ని స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సంధ్యశ్రీ మాట్లాడుతూ శిక్షణ కొరకు వచ్చిన ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో నైపుణ్యం పొంది, సొంతగా వృత్తిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం క్లబ్ వృతి సేవా డైరెక్టర్ రావి సత్యనారాయణ, ప్రోగ్రాం టైనర్ దగ్గుబాటి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిక్షణకు వచ్చే వారందరికీ అవసరమైన సామాగ్రిని రోటరీ క్లబ్ వారు ఉచితంగా అందజేస్తారని,శిక్షణకు వచ్చే మహిళలు పట్టు దలతో శిక్షణను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, సభ్యులు పాబోలో ఉదయ్ భాస్కర్, భవనం రాజగోపాల్‌రెడ్డి, కోట శ్రీనివాసరావు, నాగుబడి సుబ్బారావు, మున్నంగి వెంకట సుబ్బయ్య, గడ్డిపాటి శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం తదితర రోటరీ క్లబ్ సభ్యులు, తానా పౌండేషన్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## గంజిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శనివారం స్థానిక గంజిపాలెంలో నియోజకవర్గ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరుగుతూ వైసీపీ



పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పధకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు-2 గుంటూరు మాధవరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, చిలుకోటి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలతో పాటు వాలంటరీలు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి టిఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగంపల్లి



వెంకటేశ్వర్లు ధర్మపత్ని పద్మావతి వారి కుమారులు రవికుమార్, చంద్రశేఖర్ లు విప్పగుంట మాధవరావు ద్వారా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులకు 25 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమం లో మంచి రాజుమురళి. సూరం వేణుగోపాల్ రెడ్డి, కొడాలి కోటేశ్వరరావు ఉన్నారు.

# తెలుగుదేశం, జనసేనపార్టీలు గుంతల రహదారులపై నిరసన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వపాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోకుండా కనీసం రహదారులు మరమ్మత్తులు చేయలేని అసమర్ధ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), జనసేన అధ్యక్షుడు జానపాటిరాజా అన్నారు. తెలుగుదేశంపార్టీ అధిష్ఠానం జనసేనపార్టీల ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక పోరాటంలో భాగంగా టిడిపి జనసేన అధిష్ఠానం ఆదేశాలమేరకు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనలతో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని బెల్లంకొండ కళాశాల రహదారి, పామూరురోడ్డు పెట్రోల్ బంకువద్ద రహదారి, స్థానిక బస్టాండ్ అవరణ రహదారులను స్థానిక శివాలయం బజార్ రహదారి పరిశీలించి నిరసన తెలియజేసి ఆందోళన చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం ఒక్కఛాన్స్ పేరుతో అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు జరిగినా ఇంతవరకు రహదారులకు మరమ్మత్తులు చేపట్టకుండా గంతలుగంతలుగా అతి ప్రమాదకరంగా తయారై ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా అభివృద్ధి సంక్షేమాన్ని గాలికొదిలేసి అవినీతి అక్రమాలు దోపిడీలు అరాచకాలు విధ్వంసం కక్ష్యపూరిత రాజకీయం అక్రమకేసులు బనాయించడం వంటి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రంలో



రాక్షసపాలన సాగిస్తున్న వైసీపి ప్రభుత్వానికి ప్రజలు తగినబుద్దిచెప్పి చరమగీతం పాడాలని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి అధికారం చేపట్టేవిధంగా ప్రజలు ఆశీర్వదించి గెలిపించి వైసిపికి తగినబుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య,జె.రాజా, ఉపసర్పంచ్ పి.నరసయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు తోటచిన్నా, గుంటిమడుగు వెంకటరామరాజు, కె.మహబూబ్ బాషా, కె.యేసురత్నం, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, కె.వెంకటకొండయ్య, చావా కాశీనాధ్, జనసేన నాయకులు ఉల్లిపాయల సుబ్బారాయుడు, పార్ల రాంబాబు, యస్.సాయి, పలువురు టిడిపి, జనసేన అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు శనగ విత్తనాలు పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండికందుకూరు రైతు భరోసా కేంద్రంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య గ్రామ వ్యవసాయ సలహా మండలి అధ్వర్యంలో రైతులకు 40శాతం రాయితీతో కాక్ 2 శనగ విత్తనాలను బయోమెట్రిక్ విధానంలో పంపిణీ చేశారు.124 మంది రైతులు నమోదు చేయడం ద్వారా 147.60 క్వింటాల్ పంపిణీ చేశారు. అలాగే ఖరీఫ్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను140 మంది రైతులకు పంపిణీ చేశారు.గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్రిక, గ్రామ సలహా



మండలి అధ్యక్షుడు బొడపాటి వెంకటేశ్వర్లు, రైతులు బొడపాటి మాలకొండయ్య, పిర్ల మాలకొండయ్య, చిమట ప్రభాకర్ ,కొత్తపల్లి ప్రసాద్, పిర్ల రమాదేవి సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్టూరు సీఐగా అక్కేశ్వరావు బాధ్యతలు

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా అక్కేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న




అక్కేశ్వరరావును మార్టూరు సిఐగా నియమిస్తూ కోస్టల్ రేంజ్ ఐజి ఉత్తర్వులు జారీ చేశారు.

## తమహక్కుల గురించి తెలుసుకోవాలి



చీరాల, మేజర్ న్యూస్: బాలికలు రాజ్యాంగం తమకు కల్పించిన హక్కుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని డిబిఆర్‌సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు గుర్తు చేశారు. మండలంలోని ఈపూరుపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ బాలికల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. భారత రాజ్యాంగం బాలలకు 54 హక్కులను కల్పించిందని వాటిని స్వేచ్ఛగా బాలలు అనుభవించే విధంగా అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం బాలల హక్కులపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనోరా, ఎన్ పద్మజ, ఉపాధ్యాయులు ఎం ఝాన్సీ, కె శ్రీలక్ష్మి, సిహెచ్ అరుణకుమారి, డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ వి భగవాన్‌దాసు తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకార సంఘం సభ్యుడు గుబ్బరబోయిన రమేష్ బాబు శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. రమేష్ బాబు పార్ధీవ దేహానికి మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు కలిసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలిపారు. మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చలకు గాను 10000 రూపాయలు ఆర్ధిక సహాయాన్ని మృతుడు కుటుంబానికి అందజేసారు.



రమేష్ బాబు మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తెలిపారు. రమేష్ బాబు కుటుంబానికి టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు,తెదేపా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు చెరొక పది వేలు ఆర్ధిక సహాయం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు రుద్రబోయిన నరశింగరావు, మోసంగి కోటేశ్వరరావు, కొండెబోయిన శ్రీనివాసులు, రుద్రబోయిన పోతురాజు, మోసంగి హరి, బైనీడీ నరేష్, రుద్రబోయిన రాజు, ఓగూరు రమేష్, గుబ్బరబోయిన రామరాజు, పంది రామారావు, చంద్ర, మోసంగి ప్రసాద్, అజయ్, బుజ్జి, శివ, బైనీడి రమేష్, ధనుష్, కార్తీక్, పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటోలు అమర్చాలి

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండలం లోని తాసిల్దారు వారి కార్యాలయంలో బిజెపి యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి క్రిష్ణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ



వాహనాలపై దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటోను అమర్చాలని భారతీయ జనతా యువమోర్చా ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు గంజి మనోజ్ కోరారు. తాసిల్దార్ ఉయ్యాల పుల్లారావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు రూ.5వేలు ఆర్ధిక సహాయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రెండవ వార్డ్ లోని నరసింహస్వామి మెట్ల దగ్గర నివాసం ఉంటున్న నన్నే పీరా అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రెండో వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి



వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం నన్నే పీరా అంతక్రియలు చేసేందుకు మట్టి ఖర్చులకు రూ.5వేలు ఆర్ధిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధానకార్యదర్శి బోయిలాపల్లి కిషోర్, స్థానికులు షేక్ అలీ బాషా పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన కృష్ణ చైతన్య

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని 8వ వార్డు గొరకాయపాలెం కు చెందిన వెంకట సుబ్బారావు కుమార్తె వివాహం శనివారం జరిగింది. ఈ



కార్యక్రమానికి శాప్ నెట్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య హాజరై వధువు వెంకట అస్మిత ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణ చైతన్య వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, సంధి రెడ్డి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బీవీ కృష్ణారెడ్డి జంపు హరిబాబు తదితరులు ఉన్నారు.

## నేడు కొమ్మినేని శ్రీనివాసరావు రాక

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు నేడు మార్కాపురం రానున్నారు. కడప నుంచి ఆయన రోడ్డు మార్గంలో ఉదయం 11.30 గంటలకు మార్కాపురం చేరుకుంటారు. పిఆర్ అతిథి గృహంలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత ఆయన స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం, శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయం సందర్శించి, పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆయన పాత్రికేయులతో కొద్దిసేపు మాట్లాడుతారు. మధ్యాహ్నం భోజనం తర్వాత ఆయన ఇక్కడ నుండి త్రిపురాంతకం వెళతారని ఓయస్డీ జీవన్ తెలిపారు.

## 2024 -25 పిఆర్ఏ ప్రణాళిక :ఎంపీడీవో

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని కొండెపల్లి గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.చందన 2024-25 ప్రణాళిక ప్రక్రియ కోసం



పిఆర్ఏ పద్ధతులను ఉపయోగించారు. వనరుల మ్యాప్, సామాజిక మ్యాప్ మొదలైన వాటిని గీయడంలో గ్రామస్తులను భాగస్వాములను చేశారు. గ్రామస్తులు రోడ్లు, తోటలు సహా ఉపయోగకరమైన పనులను గుర్తించారు. ఎంపిడిఒ మార్కాపూర్ టి .చందన గ్రామస్తులకు వ్యక్తిగత సోక్ పిట్‌లు, కమ్యూనిటీ సోక్ పిట్‌ల ప్రాముఖ్యతను వివరించగా వాటిని ప్రణాళికలో చేర్చేందుకు గ్రామస్థులు అంగీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, సర్పంచ్, ఏపీఓ, ఈసీ, టీఏ, ఎఫ్ఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీచైనత్య విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూలు విద్యార్థులకు నాసా కిట్స్‌ను అందజేశారు. శనివారం కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూలు విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్స్‌ను సిటిఆర్ఐ





కృషివిజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, డా. జి. ప్రసాద్ బాబు చేతుల మీదుగా అందచేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు హైస్కూలు స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకుని అన్నీ రంగాలలో మన దేశానికి అత్యున్నతమైన పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్, ఆర్ఐ అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు , డీన్, సి బ్యాచ్ ఇంచార్జి బ్రహ్మయ్య, నాసా ఇంచార్జి ఫిజిక్స్ డిపార్టుమెంట్ టీచర్ ఎన్ రవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి ఓటర్ల జాబితాను పరిశీలించాలి :బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పేర్నమిట్ట పరిధిలో ఉన్న 39వ డివిజన్ టీడీపీ నాయకులతో సమావేశంను నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి బూత్‌లలో ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటికి అప్పుడు పరిశీలించుకోవాలి. బూత్‌లలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో నిర్వహించి టీడీపీ మ్యానిపేస్ట్‌లో ఉన్న పథకాలు గురించి ప్రజలకు తెలియజేసి వివరాలను సేకరించి టెలిగ్రామ్ బాట్‌లో రిజిస్టార్ చేయాలనీ నాయకులకు దిశానిర్దేశం సూచించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఎస్ఎన్‌పాడు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, క్లస్టర్ ఇంచార్జి ఇవరం గోవింద్, యూనిట్ ఇంచార్జిలు మలగా వెంకట్రావు, పెసల శ్రీనివాసరావు, బూత్ ఇంచార్జిలు షైక్ అమానుల్లా, కల్లూరి



వెంకటేశ్వర్లు, మంచా శ్రీనివాస్ బాబు, అన్నబత్తిన కృష్ణ, రాయిని సుధాకర్ బాబు, కొమ్మినేని హరీష్, పఠాన్ మన్సూర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపరిచేందుకే సదస్సులు

చీరాల, మేజర్ న్యూస్: ఊరూర–వాడవాడలా ప్రజలను చైతన్య పరిచేందుకే ప్రజా చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జిల్లా



ప్రముఖ నేతల తో కలిసి శనివారం ప్రజా చైతన్య సదస్సు కరపత్రాలను ఏలూరి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సులు జయప్రదం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య, బాపట్ల ఇంచార్జి వేగేశన నరేంద్రవర్మ, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, మాజీ ఎంపి కనకాల నారాయణరావు, సలగల రాజశేఖర్‌బాబు, గురుమూర్తి తదితర టిడిపి నాయకులు, జిల్లా అఖిల పక్ష బీసీ సెల్ నాయకులు తదితరులున్నారు.

## మున్సిపల్ చైర్మన్ పదవి మహిళకు దక్కింది

### అధిష్టానము మాటకు 'కట్టుబడింది'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి బి.సి.లకు కేటాయించినప్పుడు పలువురు గెలిచి పదవికి పోటీపడ్డారు. పార్టీ అధిష్టాన ం మధ్యేమార్గము 5 సంవత్సరాలు పదవి రెండు సామాజిక వర్గాలకు కేటాయిస్తున్నామని చెప్పింది. అలాగే మాటకు కట్టుబడి బి.సి.లలో ఒక వర్గానికి చెందిన మహిళకు పదవి కట్టబెట్టింది. అంతా సజావుగా జరిగిన సమయంలో పార్టీకి చెందిన పలువురు సీనియర్ కౌన్సిలర్లు నిరసవ వ్యక్తం చేస్తున్నారు. ఒక కౌన్సిలరు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మరొక కౌన్సిలర్ అధ్యక్ష ఎన్నిక సమావేశానికి రాలేదు. గతంలో మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు వైస్ చైర్మన్ పదవి కోసము పలువురు పోటీపడ్డారు. పార్టీ ఒక ముఖ్యమైన సామాజిక వర్గము అప్పట్లో పదవి కోసం పోటీపడ్డారు. రెండో వైస్ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించారు. ఒకటో వైస్ చైర్మన్ పదవి కూడా, చైర్మన్ లాగా మారుస్తారని ఊహాగానాలు మొదలయ్యాయి. పార్టీలోని ఒక ముఖ్యమైన సామాజిక వర్గము వైస్ చైర్మన్ పదవిని కోరుకుంటుంది. పార్టీలోని అన్ని సామాజికవర్గాలకు సంతృప్తి కలిగించి, రాబోయే ఎన్నికల్లో ఎటువంటి విబేదాలు లేకుండా చూడాల్సిన అవసరము అధిష్టానము మీద ఉంది. పార్టీలోని అసంతృప్తి వాదులను తృపి పరచటానికి అదిష్టానం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం

పొదిలి, మేజర్‌న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందచేశారు. పొదిలి పంచాయతీ పరిధిలోని బాప్టిస్ట్‌పాలెంలో నవంబర్



17వ తేదీన వేల్పుల రూబెన్(55) అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. రూబెన్ మృతదేహాన్ని సందర్శించిన సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూబెన్ భార్యకు ఆర్థిక సాయం అందచేశారు. బాధిత కుటుంబం అభ్యర్థన మేరకు సాయం అందచేసినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మువ్వల పార్ధ సారధి, కాటూరి పెద్దబాబు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసులు, బండి అశోక్, భూమా సుమంత్, ధర్నాసి రామారావు, రబ్బానీ, ఎద్దు నగేష్, వేల్పుల దాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలి

గిద్దలూరు, మేజన్యూస్: జాతీయ లోక్ అదాలత్ గురించి సమీక్ష డిసెంబర్ 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ గురించి శనివారం ఉదయం 11 గం.లకు కోర్ట్ సముదాయం నందు పోలీస్ ఆఫీసర్స్‌తో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్ర రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ ఈ సంవత్సరం జరుగు చివరి లోక్ అదాలత్ కావున కక్షిదారులు అందరు వినియోగించుకునేలా పోలీస్



అధికారులు చర్యలు తీసుకోవాలని, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఎక్కువగా రాజీ పడే విధముగా ఇరు వర్గాల వారితో మాట్లాడవలెనని తెలివారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సిఐ పి.దేవ ప్రభాకర్, కంభం సిఐ ఎం.రాజేష్ కుమార్, ఎక్ససిస్ సిఐ బి.అరుణకుమారి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘునాధరెడ్డి, గిద్దలూరు, అర్ధవీడు, కొమరోలు, కంభం, బేస్తవారిపేట యస్ఐలు పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు బ్యాంక్ ఆఫీసర్స్, రెవిన్యూ బి.యస్.ఎన్.ఎల్ అధికారులతో జడ్జిలు సమావేశం నిర్వహించారు.

## గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

చీరాల, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంధపాలకు రాలు డి ధనమ్మ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. స్థానిక గ్రంధాలయంలో శని



వారం పేరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల, బాలుర హైస్కూల్స్, వాసవీ, ఏకె అండ్ కె హైస్కూల్ విద్యార్థుల ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధ పాలకురాలు డి ధనమ్మ మాట్లాడుతూ మొత్తం 56 మంది విద్యార్ధులకు ఈ పోటీ లకు హాజరయ్యారని, గెలుపొందిన విద్యార్ధులకు ఈ నెల 20వ తేదిన బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్ధులను గ్రంధాలయానికి ప్రతి రోజూ తీసుకువస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పవని భానుచంద్రమూర్తి మాస్టార్, మేడం రాణి, రాణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికె చైర్మన్‌కి రోడ్డు ప్రమాదం

చీరాల(వేటపాలెం), మేజర్ న్యూస్: ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి ప్రమాధానికి గురయ్యాడు. ఈ దుర్ఘటన శనివారంవేటపాలెం మండలం పాపాయిపాలెం జంక్షన్ వద్ద



చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కావూరి రమణారెడ్డిని ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదవాశాత్తు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కావూరి రమణారెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. అదే విధంగా మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వ్యక్తికి కూడా గాయాలవ్వడంతో ప్రమాదాన్ని గుర్తించిన ఇతర వాహన చోధకులు తీవ్ర గాయాలు అయియన ఇరువురిని చీరాల ఏరియా హాస్పటల్‌కు తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం కావూరి రమణారెడ్డిని మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఒంగోలు సంఘమిత్ర హాస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం కావూరి రమణారెడ్డి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపైపోలీసులు వివరాలు నమోదు చేశారు.

## అయ్యప్ప స్మరణతో మారు మ్రోగిన ఉల్లగల్లు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు గ్రామం శనివారం అయ్యప్ప నామ స్మరణతో మారు మ్రోగింది. ఆగ్రామానికి చెందిన శివశంకర్ 18సార్లు అయ్యప్ప మాలధారణ చేశారు. అందులో భాగంగా భారీ పడి పూజ ఏర్పాటు చేశారు. అరటి బోదెల తో ఏర్పాటు చేసిన వినాయక, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వాములు మందిరంలను శోభాయమానంగా ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో దేవత మూర్తులు విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొని భజనలు చేశారు.

## ఉపాధిపనులపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం సిబ్బంది క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి నమోదు చేయాలని యంపిడిఓ రామచంద్రరావు అన్నారు. శనివారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం సిబ్బందితో సమావేశం నిర్వహించి మండలంలో గ్రామస్థాయిలో ఉపాధి కూలీల వివరాలు ప్రభుత్వం చెల్లించిన కూలీ వేతనాలు అదేవిధంగా ఉపాధి హామీపథకం కింద ప్రభుత్వ భవనాల నిర్మాణం రహదారులు జగనన్న లేఅవుట్ల అభివృద్ధి పనులకు సంభందించి వివరాలు ఎటువంటి అవకతవకలు ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా భాద్యతగా ఆడిట్ చేయాలని అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో యంపిడిఓ రామచంద్రరావు, ఏపీఓ వాక్యవతి, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరుగు పందెం పోటీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థులకు 100 మీటర్ల పరుగు పందెం పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్, శ్రీసాయి ఒలంపియాడ్, సెయింట్ పీటర్స్, లిటిల్ ఏంజిల్స్, శాంతినికేతన్ పాఠశాలలకు చెందిన 242 మందివిద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శివ నాగేశ్వర రావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, గ్రంథపాలకుడు ధన్యవాదాలు తెలిపారు.



## జూనియర్ కళాశాలను పర్యవేక్షించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్ణీత గడువు మేరకు సిలబస్ పూర్తి కాకపోవడం పట్ల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం సాయంత్రం కళాశాలను తనిఖీ చేశారు. కొన్ని తరగతులకు వెళ్లి ఎంత మేరకు సిలబస్ పూర్తి అయింది అని



తెలుసుకున్నారు. విద్యార్థులు నోట్ పుస్తకాలను పరిశీలిం చారు. విద్యార్థుల హాజరు శాతాన్ని తనిఖీ చేశారు. నిర్ణీత గడువు మేరకు సిలబస్ పూర్తి చేయక పోవడం పట్ల అధ్యాపకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు హాజరు 50 శాతం మేరకే ఉండటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతాన్ని పెంచాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆయన ఆదేశించారు. నాడు-నేడు పథకం కింద జరుగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. పనుల తీరుతెన్నులపై కళాశాల ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మండలంలోని కరేడులో కే.జీ.బీ.వీ పాఠశాలలో వంటలను పరిశీలించి,విద్యార్థులు ట్యాబ్‌లు సగం మంది ఉపయోగిస్తున్నారని, విద్యార్థులందరూ ట్యాబ్‌లు పూర్తిగా ఉపయోగించేల సిబ్బంది చూడాలని ఆయన ఆదేశించారు అనంతరం ఉలవపాడులోని మూడవ సచివాలయాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆ.ర్జె.డి వి.ఎస్.సుబ్బారావు, సబ్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ, డీఈఓ మధుబాబు, తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ సయ్యద్ జిలాని బాషా పాల్గొన్నారు.





## ఉప్పుగుండూరులో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఉప్పుగుండూరు గ్రామం క్రిస్టియన్ పాలెంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్ని టీడీపీ మ్యానిపేస్ట్ కరపత్రలను ఇంటి ఇంటికి పంచుతూ 2024లో టీడీపీ గెలిపించాలని కోరిన సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్, ముప్పవరపు వీరయ్య చౌదరి, తేళ్ళ మనోజ్ కుమార్, గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, కనగాల శ్రీనివాస్, చాట్ల నారాయణ, పెంట్యాల వెంకటేశ్వర్లు, గోళ్ల బాబు రావు, సెల్వం, జాన్సన్, నాగార్జున, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన పంచాయితీ అధికారులు

### 'సూర్య' కథనానికి స్పందన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక బస్టాండ్ పోలీసు స్టేషన్ ఎదురుగా వ్యర్థపదార్ధాలకు నిలయంగా విలువైన ప్రభుత్వ స్థలం అను పేరుతో శుక్రవారం 'సూర్య' దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు స్థానిక అధికారులు స్పందించి శనివారం పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్ అధ్వర్యంలో పారిశు ద్ధ్య కార్మికులు వ్యర్థపదార్థాలను తొలగించి చెత్తాచెదారాలు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు పలువురు సమాజాభివృద్ధికి ప్రజలకు సంభంధించిన సమస్యలను పరిష్కరించడంలో 'సూర్య' దినపత్రికకు ప్రత్యేకంగా అభినందించారు.



## ప్రకృతి సంపదను దోచుకుంటున్న జగన్

దర్శి, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఉన్నటువంటి ప్రకృతి సంపాదను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దోచుకుంటున్నాడని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. దర్శి పట్టణంలోని 20వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి, 150మంది సహచర ఎమెల్యేలు, వైసిపీ నాయకులు అందరు కలసి రాష్ట్రంలో ప్రకృతి సంపాదను దోచుకుంటున్నారని, ఇసుక, మద్యం, భూ దందాలు అనేక రూపాలలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయం, అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. పల్లెటూరు నుండి పట్టణాల వరకు అభివృద్ధి బాటలో నడవలన్నా, భావితరాల భవిష్యత్ బాగుపడాలన్నా ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమనికి ముందుగా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు, కనుక సైదా, సతీష్, వెంకట్రావు, సురేష్, నారపుశెట్టి మధు, సంఘు తిరుపతిరావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదరి శోభారాణి, బాల శ్రీను, మాలకొండయ్య, జూపల్లి కోటేశ్వరరావు, సందు శీను, చౌడయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పోటీ పరీక్షలు

అద్దంకి, మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అద్దంకి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్రత్వం, క్విజ్ మరియు క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, భాష్యం స్కూల్, రవీంద్ర భారతి ఎయిడెడ్ స్కూల్, చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు చెందిన 207 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలోని విజేతలకు ఈనెల 20వ తేదీన వారోత్సవాల ముగింపు సందర్భంగా అద్దంకి శాఖ గ్రంథాలయం వద్ద బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని గ్రంథపాలకుడు సుగుణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ జీవిత బీమాని పొందాలి

### - ఒంగోలు ఎల్ఐసి ఎస్.బి.హెచ్ చైర్మన్ సాల్మన్ రాజు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జీవిత బీమా ద్వారా ఒకపక్క పొదుపు మరో ప్రక్క బీమా లభించునని ప్రతి ఒక్కరూ జీవిత బీమాను పొందాలని ఒంగోలు ఎల్ఐసి ఆఫ్ ఇండియన్ సీనియర్ బ్రాంచి మేనేజర్ పి.సాల్మన్ రాజు కోరారు. సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం జరిగిన మండల స్థాయి ఎల్ఐసి ఏజెంట్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ సమావేశానికి ఒంగోలు ఎల్ఐసి ఏబీవీలు ఈ.రాజ్య లక్ష్మి, పి.శివశంకర్ రావులు అధ్యక్షత వహించారు. ఎల్ఐసి మెచ్యూరిటీ క్లైయిమ్స్ లోన్ సదుపాయం మనీ బ్యాక్ చెల్లింపులు సత్వరమే చెల్లించ బడుతునట్లు సాల్మన్ రాజు పేర్కొన్నారు. ఒంగోలు ఎల్ఐసి బ్రాంచ్ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి 13500 పాలసీలు 39 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రీమియం టార్గెట్ ఉండగా నేటి వరకు 6200 పాలసీలతో 17 కోట్ల ప్రిమియం వచ్చినట్లు ఆయన తెలిపారు. నూతన వ్యాపారాన్ని ఘనంగా పెంపొందించాలన్నారు. వ్యక్తిగత ఇన్సూరెన్స్ డిపాజిట్లు ఇన్సూరెన్స్ నెల నెల పెన్షన్లను సీనియర్ సిటిజన్స్ పొందాలన్నారు. ఏజెంట్లు బాగా పనిచేసి జీవిత బీమా ద్వారా తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని సాల్మన్ రాజు కోరారు. ఈ సమావేశంలో మండల ఎల్ఐసి ఏజెంట్లు పి.సుధాకరరావు, శిఘాకొల్లి శ్రీనివాసరావు, కే.రంగనాథ్, పి.చిరంజీవి, శేషం రాజు, ఎం.గణేష్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బల్లికురవలో అద్వానంగా రోడ్లు

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఆధ్వాన్నంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టీడీపీ జనసేన ఆధ్వర్యంలో శనివారం మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఆందోళన చేపట్టారు. రహదారులపై చిన్న చిన్న గోతులు కూడా పూడ్చలేని దుస్థితిలో ప్రభుత్వం నాగున్నరేళ్లుగా నిర్వహణ లేక ధ్వంసమైన మొత్తం రోడ్లు ఉన్నాయని చంద్రబాబు నాయుడు వస్తేనే రోడ్లు బాగు పడతాయని అన్నారు. కనీసం రహదారుల్లో చిన్న చిన్న గోతులను కూడా పూడ్చలేని



దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని సూరేపల్లి గ్రామంలో ఉమ్మడి పార్టీ నేతలు ధ్వజమెత్తారు. రహదారుల దుస్థితి పై బల్లికురవ మండల టీడీపీ,జనసేన సంయుక్తంగా గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు.సూరేపల్లి రోడ్డులో ఉన్న గుంతల వద్ద నిరసన తెలిపారు.సైకో రాజ్యంలో రోడ్లు నాశనం అంటూ నినదించారు. తెదేపా హయాంలో గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో అద్దంకి నియోజకవర్గంలో బిటి రోడ్లు174కోట్ల రూపాయలతో 274కి.మీ రోడ్లు వేసారని గుర్తు చేశారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో నాశనం చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు గుంతల రాజ్యం చూడాల్సిన పరిస్థితి వచ్చిందని నేతలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నేతలు పాల్గొన్నారు.

# గోతులు కూడా పూడ్చలేని 'బాలినేని'

**బాలినేని ఉన్నంత వరకు ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి చెందదు**

**తండ్రి, కొడుకులు ఒంగోలును భ్రష్టుపట్టించారు**

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండీ ఏమి లాభం**

**కాలనీల్లో రోడ్ల దుస్థితి అధ్వానం, డ్రైన్లు, కాలవలు అస్థవ్యస్థం**

**ఎన్నికల వేళ హడావుడి శంఖుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు**

**కొప్పోలు రోడ్డులో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది...?' టిడిపి, జనసేన శ్రేణులు**

**బాలినేని అభివృద్ధి చేసిందేదో ప్రజలకు చెప్పు : దామచర్ల**

**2024లో బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి సాగనంపుతారు: షేక్ రియాజ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐదుసార్లు శాసన సభ్యులుగా, మంత్రిగా ఉన్నా ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమి లేదని, కనీసం కాలనీల్లో గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో బాలినేని ఉన్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ఉమ్మడి పార్టీల కార్యచరణ పిలుపులో భాగంగా ఒంగోలులోని కొప్పోలులో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది...?' కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలు కాలనీలో పర్యటించి, గుంతల వద్ద బైటాయించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వ తీరుపై నినదించారు. స్థానికులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను దామచర్ల, రియాజ్ దృష్టికి తీసుకొచ్చారు.

**బాలినేని చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెప్పాలి: దామచర్ల**

అనంతరం మీడియాతో దామచర్ల మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణమంటేనే ప్రజలు వణికిపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారులపై ఉన్న గోతులు చెరువులను తలపిస్తున్నా ఈ ప్రభుత్వానికి ఏమీ పట్ట డం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారు లను కూడా నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 25 వేల కి.మీ. సిమెంటు రోడ్లు వేసినట్టు తెలిపారు. టీడీపీ, జనసేన కలిసి వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను గద్దెదింపుతామన్నారు. దాచుకోవడం, దోచుకోవడం తప్ప ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఉన్న కొండలను, ఇసుక క్వారీలను మొత్తం దోచేశాడని విమ ర్శించారు. ప్రజలకు అవసరమైన రోడ్లు కనిపించలేదా అని ప్రశ్నించారు.

**2024లో ప్రజలు బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి సాగనంపుతారు : షేక్ రియాజ్**

నియోజకవర్గ జనసేనఇన్‌చార్జ్ షేక్ రియాజ్ మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రోడ్లు మరింత అధ్వానంగా ఉన్నాయన్నారు. జగనన్న రోడ్లు నరకానికి రహదారులుగా ఉన్నాయని విమర్శించారు. ఎప్పుడైనా 9వ డివిజన్‌లో పర్యటించావా....? అని బాలినేన్ని ప్రశ్నించారు. టిడిపి హాయంలో వేసిన రోడ్లు దెబ్బతిని గుంతలుగా మారితే అవి కూడా పూడ్చలేని అసమర్ధ ఎమ్మెల్యే బాలినేని ధ్వజమెత్తారు. బాలినేని ఉన్నంత కాలం ఒంగోలు అభివృద్ధి చెందదని అన్నారు. తండ్రి, కొడుకులు ఒంగోలును భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. వైసీపీ నేతలు అక్రమార్జనకు అల వాటు పడి ఒంగోలులో భూ కబ్జాలు, ప్రభుత్వ సంపదలను కొల్లకొడుతున్నారని అన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉండీ నువ్వు చేసిన అభివృద్ధిపై చర్చకు వచ్చే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. 2024లో ప్రజలంతా బటన్ నొక్కి శాశ్వతంగా జగన్‌కు ఇంటికి పంపించడం ఖాయమని షేక్ రియాజ్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, కల్యాణ్ ముత్యాల, టిడిపి నగరఅధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, షేక్ కపిల్‌బాషా, టీడీపీ డివిజన్ అధ్యక్షులు మునీంద్ర, నడిపినేని భాస్కర్, బండారు మదన్, కే.కుసుమకుమారి, పసుపులేటి సునీత, నిడమానూరి పావని, బీరం అరుణారెడ్డి, ఆర్ల వెంకట రత్నం, షేక్ హాజీమునిషా, నాళం నరసమ్మ, టీడీపీ, జనసేన వీర మహిళలు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**రూ 1.76 కోట్లతో మాతా శిశు వైద్యశాలలో 16 బెడ్లతో అదనపు భవనం నిర్మితం**

**జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బాలినేని**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మాతా శిశు వైద్యశాలలో 16 బెడ్లతో అదనపు భవనాన్ని నిర్మించినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. శనివారం స్థానిక కోర్టు సెంటర్లోని మాతాశిశు వైద్యశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ క్రింద ఉన్న మాతాశిశు వైద్యశాలలో ప్రస్తుతం ఉన్న 50 బెడ్లతోపాటు, నాబార్డు నిధులతో రూ.1.76 కోట్లతో 16 బెడ్ల అదనపు భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఒంగోలు, కొండేపి, ఎస్.ఎన్.పాడు ప్రాంత ప్రజలు ప్రసవాల కోసం ఎక్కువగా ఈ ఆసుపత్రికి వస్తారన్నారు. ప్రస్తుతం ఉన్న గైనకాలజీ, పీడియాట్రిక్ విభాగాలకు ఈ భవనం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అవసరమైన పరికరాలతోపాటు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అదనపు భవనం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పడుతుంద న్నారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అదనపు భవన నిర్మాణం ద్వారా ముఖ్యంగా ప్రసవాలకు, చిన్నపిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా మౌళిక వసతులు, సదుపాయాలు ఇక్కడ ఉన్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో సి.సి. రోడ్లకు శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. ఎస్.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం. విజయభాస్కర్ డి.సి. హెచ్.ఎస్. ఎస్.ఎన్. మూర్తి, డి.ఈ.ఎం.వి.రత్నం, జె.ఈ. వెంకట్, మెడికల్ సూపరింటెండెంట్స్ వెంకట్రావు, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్మరణతో మారుమ్రోగిన ఊళ్ళగల్లు



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఊళ్ళగల్లు గ్రామం శనివారం అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఆగ్రామానికి చెందిన శివశంకర్ 18సార్లు అయ్యప్ప మాలధారణ చేశారు. అందులో భాగంగా భారీ పడి పూజ ఏర్పాటుచేశారు. అరటి బోదెలతో ఏర్పాటుచేసిన వినా యక, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వాములు మందిరంలను శోభయమనంగా ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలు తో దేవత మూర్తులు విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొని భజనలు చేశారు.

## ఉప్పుగుండూరులో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: ఉప్పుగుండూరు గ్రామం క్రిస్టియన్ పాలెంలో బాబు స్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్ని టీడీపీ మ్యానిపేస్ట్ కరపత్రలను ఇంటి ఇంటికి పంచుతూ 2024 లో టీడీపీ గెలిపించాలని కోరిన సంత నూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్‌కుమార్, ముప్పవరపు వీరయ్య చౌదరి, తెళ్ళ మనోజ్ కుమార్, గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, కనగాల శ్రీనివాస్, చాట్ల నారాయణ, పెంట్యాల వెంకటేశ్వర్లు, గోళ్ల బాబు రావు, సెల్వం, జాన్సన్, నాగార్జున, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.